A-66141



THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

First day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 26th June 1964.

The House met at Half Past Ten of the Clock.

(*Mr. Speaker in the Chair*)

OBITUARY
CONDOLENCE RESOLUTION

re : The demise of Pandit Jawaharlal Nehru, the Prime Minister of India.

Mr. Speaker : Honourable Members, we are about to perform a very sacred duty of passing a Condolence Resolution on the demise of our great beloved Leader and Prime Minister, Jawaharlal Nehru. On a solemn occasion like this, I would like to be very indulgent and allow every honourable member of this House who wants to speak on this Resolution. I would only appeal to all of you to observe perfect silence when the Resolution is passed.

I now call upon hon. Sri N. Ramchandra Reddy, Minister for Revenue to move the resolution on behalf of the Leader of the House, Sri K. Brahmananda Reddy.

The Minister for Revenue (Sri N. Ramachandra Reddy) :

Mr. Speaker, Sir, on behalf of hon. Sri K. Brahmananda Reddy, Leader of the House, I beg to move :-

"That this House places on record its deep feelings of profound grief at the passing away of our beloved Leader Pandit Jawaharlal Nehru, Prime Minister of India.

And this House expresses its firm resolve to strive for the ideals of world peace and progress and national unity, solidarity and prosperity to which he dedicated himself throughout his life".

Mr Speaker :- Resolution moved.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— అధ్యక్ష, మన ఏకైక నాయకుడు, మన ప్రధానా మాత్యులు అయిన పండిట్ జవహర్లాల్ నెహ్రూగారికి శ్రద్ధాంజలి సమర్పించుటకు ఇక్కడ మనమందరము సమావేశము అయినాము. దాదాపు ఒక నెల రోజుల క్రితం తలవని తలంపుగా వారు మనలను, ఈ దేశాన్ని వదలి పెట్టి పోయారు. ఈ దేశానికి స్వాతంత్ర్యము సంపాదించడానికి, తరువాత దేశాన్ని పునరుద్ధరించడానికి, దేశంలో నిర్మాణ కార్యక్రమాలను జరిపించడానికి వారు చేసిన అమోఘమైన సేవను గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. కేవలం అతను ఒక వ్యక్తి అనే కాదు, పూర్తిగా భారత జాతినే సముద్ధరించాడు అంటే, అతనే దేశము, దేశమే అతను అంటే కూడా ఏమి అతిశయోక్తికాదు, అతను ఎన్నో త్యాగాలు చేసి, మన పూజ్య గాంధీజీగారి ప్రథమ శిష్యుడుగా, వారసుడుగా, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ దేశాన్ని సముద్ధరించడానికి ఎన్నో మార్పులు తీసుకు వచ్చారు అనే విషయం మన మందరము చూస్తూనే ఉన్నాము. కేవలము ఒక భారత దేశము యొక్క సముద్ధరణకే కాదు, మొత్తం ప్రపంచము యొక్క శాంతిని నెలకొల్పడానికి ఏ విధంగా కృషి చేశారు అనేది మనము చూస్తూనే ఉన్నాము. ఇతర దేశస్తులు, రాజకీయ వేత్తలు పెద్దపెద్దవారు కూడా ఏ విధంగా శ్రద్ధాంజలి చెప్పారు, అతని జీవితకాలంలో కూడా, అతని యొక్క గుణ గణాలను అయితేనేమి, అతని యొక్క నైతిక శక్తిని అయితేనేమి ఎంతగా కొనియాడారు అనే విషయాన్ని మనము చూస్తూనే ఉన్నాము. He was the Builder of a Modern India. అంటే, అతను ఏ ఆశయాలు అయితే మనకు చూపించి వెళ్లాడో, ఆ ఆశయాలను మనము దృష్టిలో పెట్టుకొని, అతని మార్గదర్శకత్వాన్ని అనుసరించినట్లయితే, దేశములో ఉన్న ఐక్యతను పెంపొందించినవారమే, దేశములో ఐక్యతను సాధించడానికి, మనము కృషిచేసిన వారమవుతాము. అతను వెళ్ళిపోయినప్పటికీ, [illegible] అతనిపట్ల [illegible] ఆదర్శాలపట్ల [illegible] ఉన్నది. మనమందరము సమైక్యంగా ముందుకు ఎట్లా వెళ్ళగలుగుతాము అనేటటువంటి సందేహము కూడా కొందరిలో కలిగింది. అటువంటి

పరమపదించిన తరువాత , అదేరోజున నేను డిల్లీ వెళ్ళడం తటస్థించింది. ఆనాడు పార్లమెంటులో కూడా ఈ విధంగానే వారు శ్రద్ధాంజలి సమర్పించడానికి సమావేశం అయినప్పుడు, కేవలం స్వపక్షీయులు కాంగ్రెస్ వారే కాదు, ప్రతిపక్షనాయకులందరు కూడా ఈ తరుణంలో అందరము కలిసి మెలసి ఉండాలని ముఖ్యంగా కాంగ్రెసు వాళ్ళందరు బాగా గట్టిగా కలిసిమెలసి ఐక్యంగా వుంటెనే ముందు కార్యక్రమాలు చక్కగా జరగడానికి అవకాశం వుంటుందని ప్రతిపక్ష నాయకులందరు చెప్పారు. అటువంటి మహా వ్యక్తినీ మనము కోల్పోయాము. ఈ అఘాతాన్ని పూర్తిచేయడానికి మన మందరము సమైక్యంగా ఉంటేనే, ఈ కార్యక్రమాలన్ని సక్రమంగా జరుగుతాయి గాని, లేకుంటే లేదు. మన భారతదేశము ఒక విశాలమైన దేశము. ఎన్నోజాతులు ఉన్నాయి, ఎన్నోభాషలు మాట్లాడుతున్న వాళ్ళు ఉన్నారు, ఎన్నోవ్యక్తిగత అభిప్రాయాలు, అవన్ని కూడా ఉన్నాయి. ఇన్ని రాష్ట్రాలు, ఇవన్ని ఉన్నప్పటికి అందరిలోను సమైక్యతా భావాన్ని unity in diversity అనేది ఈ ఒక్క వ్యక్తిలోనే, ఇవన్ని సాధించబడినాయి అంటే అతిశయోక్తి కాదు అని ప్రత్యేకంగా నేను మీ అందరి తోను మనవి చేస్తున్నాను. ప్రపంచశాంతికై మనము ఏ Power blocks లోను చేరక, మన దేశాన్ని చేరనీయక Non-alignment Policy అనేటటువంటి దానిని దేశానికి నేర్పించి ప్రపంచములో శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నం చేసినటువంటి ప్రపంచ శాంతిదూత అని ప్రత్యేకంగా నేను చెప్పవలసిన అవసరం లేదు. ఇవన్ని కూడా దృష్టిలో పెట్టుకొని, ముఖ్యంగా అతని గుణ గణాలను, అతను మనకు చూపిన మార్గాన్ని మనము అమలు పెట్టడానికి ప్రయత్నంచేస్తేనే దేశము ముందుకు వెళ్ళడానికి అవకాశం ఉంటుంది. భారత దేశంలో ఎక్కడ వెనుకబడిన జాతులు, అణగ ద్రొక్కబడిన వాళ్ళు వున్నప్పటికి, అటువంటి జాతులను సముద్ధరించడానికి అతను రాత్రింబవళ్ళు కృషిచేశారు. కేవలం భారతదేశంలోనే కాదు, ప్రపంచంలో ఏ దేశాన్ని వెనుక ఎక్కడ ఏ మూలనైన ఏ అన్యాయం జరిగినప్పటికి ఇదిగో ఇక్కడ ఈ అన్యాయం జరుగుతున్నది. దీనిని ఆరికట్టడానికి మనము ప్రయత్నం చేయవలసి ఉంటుందని చెప్పి వెనుక బడిన జాతులను, అణగద్రొక్కబడిన జాతులను సముద్ధరించడానికి శీఘ్రమైన కృషి ప్రయత్నం చేసి ఆవిధంగా సఫలీకృతం అయినాము అంటే అది అతని యొక్క వ్యక్తిత్వము, గొప్పతనము వల్లనే అని చెప్పవలసిన అవసరం ఉన్నది. ఇవన్ని కూడా చూస్తూఉంటే ప్రపంచంలో ఒక విధమైన [illegible] మన ప్రధానా మాత్యులు మనలను విడిచిపెట్టి వెళ్ళిపోయినా [illegible] ఇతర దేశమ్తుల్ని రాజకీయ నేతల్ని పెద్ద పెద్ద [illegible] సి అతనికి శ్రద్ధాంజలి [illegible]

నెహ్రూ గారియొక్క ఆశయాలు, సిద్ధాంతాలు ప్రపంచములో ఏ విధంగా వ్యాప్తి అయినాయో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 17 సంవత్సరాల నుంచి, ఈ దేశాన్ని ముందుకు తీసుకు వెళ్ళడానికి ప్రయత్నంచేశారు. వారు ఏ ఒక ఉపన్యాసం చేసినప్పటికినీ, దాంట్లో ఒక విధమైన నిగూఢమైన నగ్నమైన సత్యాలు పూర్తిగా కనిపిస్తూ వచ్చాయి, ముఖ్యంగా వారి ఉపన్యాసాలు ఈ జాతిని పూర్తిగా సముద్ధరించడానికి ఎంతో ఉపయోగపడినాయి. ప్రతి ఒక ఉపన్యాసములోను ఎంతో జాగృతి, ఎంతో చైతన్యం, ఈ జాతికి కలిగింది అంటే కేవలం అతని యొక్క వ్యక్తిత్వం వల్లనే అతని శక్తి వల్లనే అది కలిగింది మనము సాంఘికంగా గాని, రాజకీయంగా గాని ఏ సంస్థ పెట్టుకొన్నప్పటికినీ అతని యొక్క ఉపన్యాసాల వల్ల, అతని దోరణి వల్ల, అతని నడవడి, మార్గదర్శకత్వం వల్లనే ఈ చైతన్యం ఈ దేశ జాతికి కలిగి తన కాళ్ళపైన తాను నిలబడ గలిగింది అంటే ఆ మహావ్యక్తిని మనము ఎన్నడూ కూడా మరచి పోలేము. వారు ఈ జాతిని సముద్ధరించడానికి ఏ విధంగా ప్రయత్నం చేశారు అనేది నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. వారి అంత్య క్రియలు జరిగేటప్పుడు, డిల్లీలో గాని, వివిధ రాష్ట్రాలలోగాని, ప్రతి చోట ఏ విధంగా ప్రజలు అందరు కూడా దుఃఖములో మునిగి, అతని యొక్క చివరి దర్శనం చేసుకొనడానికి డిల్లీలో అయితేనేమి, ఇతర చోట్ల అయితేనేమి, అన్ని రాష్ట్రాలలోను వారి యొక్క అస్థికలను ప్రజలందరు చూడడానికి ఏ విధంగా రకరకాలవారు వచ్చి తమ దుఃఖాన్ని వ్యక్తిపరస్తూ ఉన్నారంటె ప్రజలకు అతనిపైన ఎంత ప్రేమ ఉన్నది అనే విషయము ప్రత్యేకంగా నేను చెప్పవలసిన అవసరం లేదు. అతను ఒక రాజకీయ నాయకుడు అనే కాదు, ఒక Philosopher అనే కాదు, ఒక రచయిత అనే కాదు, ఒక Reformer అనే కాదు, మానవునికి ఎన్ని గుణగణాలు వుండవలెనో, అవన్ని, అన్ని శక్తి సామర్థ్యాలు కూడ ఒక వ్యక్తిలోనే వివిడికృతం అయి ఉన్నాయంటే అది సామాన్యవిషయంకాదు, నిజంగా అతను ఒక యుగపురుషుడు అనిచెప్పవలసి యుంటుంది. 17 సంవత్సరాలు దేశాన్ని సముద్ధరించడానికి ప్రయత్నంము చేశాడు అంటే ఈ 17 సంవత్సరాలకు (Nehru Age) అని నెహ్రూ యుగమని అంటే అందులో అతిశయోక్తి లేదు, అతడు పూర్తిగా చరిత్ర సృష్టించినాడు. అటువంటి ఒక చరిత్రను, దేశ చరిత్రను గురించి, 10, 15 నిమిషాలలో కొన్ని వాక్యాలలో చెప్పాలంటే సాధ్యం కాదు. ఇప్పుడు మనము చూస్తూ ఉన్నాము, ఇతర దేశాలల్లో అతను వ్రాసిన పుస్తకాలు రోజుకొక తకతక లాడుచున్నారు అంటే ఆగ్రంథాలు ఎంత రుచికరమైనవో, ఎంత అభిస్నిగ్ధకరమైనవో, ప్రజలకు వీవిధంగా వుపయోగ పడతవో నేనువేరే చెప్పనక్కరలేదు. అట్టిమహాపురుషునకు సిద్ధాంజలి సమర్పించుటకు ఈనాడుసమావేశం అయినాము. వారి గుణగణాలు, ఆదర్శాలు, సిద్ధాంతాలు, పూర్తిగా అమలుజరుపుటకు శపథం తీసుకో

వలసిన అవసరం ఉన్నది. మనలో ఏభేదాభిప్రాయంఉన్నా, ఆనైక్యత ఉన్నా, ఆయన జీవిత కాలములో మనకు ఏవిధంగా మార్గదర్శకులై చూపించిరో అవి ఆమలులో పెట్టుటకు ప్రయత్నిస్తేనే, వారి ఆత్మకు శాంతి కలుగుతుంది. పూజ్యులు మహాత్మగాంధీగారు వారిని గురించి ఆయన తన వారసుడని చెప్పారు; దేశం ఆయనచేతుల్లో సంరక్షింప బడుతుందని, ఆయన దేశానికి మార్గ దర్శకుడు అవుతాడని, సక్రమ పంథాలో దేశాన్ని ముందుకు తీసుకపోగలిగినశక్తి ఆవ్యక్తిలో ఉన్నదని గాంధిగారు చెప్పారు. అది నిరూపణ అయినది. పూర్తిగా 17సవంత్సరాలు దేశాన్ని సముద్ధరించడానికి; మహాత్మగాంధీగారి ఆశయాలను అమలుపరచడానికి నిజమైన వారసుడుగానే నెహ్రూగారు ప్రవర్తించారు గనుక మనమందరం వారికి శ్రద్ధాంజలి సమర్పించి వారికుటుంబానికి, ముఖ్యంగా వారి ప్రియతమ కూతురు శ్రీమతి ఇందిరాగాంధిగారికి సానుభూతి తెలుపవలసిన అవసరం ఎంతైనా ఉన్నది; కుటుంబం అంటే వారి సోదరీమణులు, ఇందిరాగాంధిగారు, మాత్రమే కాదు — భారతదేశం వారికుటుంబం అనే అభిప్రాయం ప్రతివ్యక్తికిఉన్నది. ప్రతి వ్యక్తికి "నాది" అనేది పోయిందని బాధపడినారు. ప్రజలలో ఆభావం వారు కలుగజేశారు, నేను ఏకగ్రీవంగా సభవారందరితో కలిసి సంతాపం తెలుపుతూవారికి శ్రద్ధాంజలి సమర్పిస్తున్నాను.

శ్రీ పి సుంచయ్య (గన్నవరము) :—అధ్యక్ష, భారత దేశ స్వాతంత్రోద్యమ. మహా నాయకులు, స్వతంత్రం వచ్చినతరువాత ఆధునిక పద్ధతులలో నవభారతనిర్మానానికి పునాదులు వేసిన మహా నాయకులు శ్రీ పండిట్ నెహ్రూగారు మే 27 తేదిన పరమపదించారు. వారి అస్తమయముతో భారతదేశ చరిత్రలో మరొక శకము పూర్తి అయినదని అందరం బాధపడుతున్నాము. భారత దేశం ఉజ్వల చరిత్రలో బుద్ధుడు, ఆశోకయుగం అని ఒక యుగంఉన్నది. తరువాత యుగములో గుప్తరాజ్యాలలో (Gupta Period) ఒక యుగం ఉన్నది, తరువాత అక్బరు యుగం. అది ఒక ప్రత్యేక యుగంగా చూసుకోవాలి. ఆ తరువాత బ్రిటిష్ సామ్రాజ్యవాదులు భారతదేశాన్ని ఆక్రమించిన తరువాత మరియొక యుగం ఆరంభమయివది. 1857 లో మొట్టమొదటి స్వాతంత్ర్యపోరాటం ఆరంభమయినది. తరువాత 1947 లో ఆగస్టు 15 వతేదీన బ్రిటిష సామ్రాజ్య వాదులను మన దేశం నుంచి తరిమి వేసేవరకు జరిగిన మహోన్నత స్వాతంత్ర్య పోరాటములో మహాత్మ గాంధి, నెహ్రూగార్లది ఒకప్రత్యేక కాలము. స్వాతంత్ర్య పోరాటములో ప్రజాసామాన్యం పాల్గొనుటకు కాంగ్రెసు పంథాను నాయకత్వం వహించి, అన్ని వర్గాల వారిని, రాజకీయ అభిప్రాయాలు కలిగిన వారినందరిని సమైక్యపరచి ఐక్యసంఘటనగా ఏర్పడి బ్రిటిషుసామ్రాజ్య వాదులను తరి

దేశంనుంచి తొలగించటానికి నడిపిన ఉద్యమాల్లో మహాత్మగాంధి యొక్క, నెహ్రూ యొక్క ప్రత్యేక పాత్రఉన్నదని అందరంఆంగీకరించిన విషయమే. స్వాతంత్ర్య పోరాటంలో సామాన్య ప్రజానీకం పాల్గొనుటకు దేశంయొక్క సంపూర్ణస్వాతంత్ర్యం దృష్ట్యా హిందూ ముస్లీము ఐక్యత కొఅకు అస్పృశ్యతానివారణకొరకు కృషిచేస్తూ చివరకు తన ప్రాణాలు తుపాకీ గుండ్లకు బలిఅయి ఆత్మార్పణను చేసిన మహాత్మా గాంధిగారు బుద్ధునివలె ఆదర్శంగా మన ముందు ఉన్నారు. వారి ఆదర్శాల కొరకు ఆధునిక పద్ధతులలో దేశాన్ని ముందుకు తీసుక పోవటానికి బాధ్యత స్వీకరించి నాయకత్వం వహించిన నాయకుడును పేరు గన్న జవహర్‌లాల్ నెహ్రూగారు మరొక 16 ఏండ్లు జీవించి భారతదేశం ఆధునిక పద్ధతులలో అభివృద్ధిచెందుటకు పునాదులు వేయడం చూచాము. ఇప్పుడు శ్రీ నెహ్రూగారి అస్తమయంతో ఆశకం పూర్తి అయినది. ఈ నూతన శకంలో ఈశకపురుషులు చూపించిన దారిని, వారు ఆశించిన విధానాలను అమలు జరుపుటకు మన మందరంపూనుకొనవలసి యుంటుంది. ఇది మనందరిమీదఉన్న మహా బాధ్యత. ఈ సందర్భంలో జవహర్‌లాల్‌గారి రాజకీయ జీవితంచూసినప్పుడు కొన్ని ముఖ్యమైన ఘటనలు దృష్టిలో మెదులుతూ ఉంటాయి. 1920లో పంజాబులోజరిగిన హత్యల విచారణసందర్భంలో వారు అక్కడమారుమూలల గ్రామాలకు వెళ్లి సాక్ష్యం సేకరించడం ఒక ప్రత్యేకసంఘటన అనేది నాదృష్టిలో ఉన్నది. నాకు జాతీయోద్యమ భ్రమలు రావటానికి మొదటి కారణం జలియన్‌వాలా బాగ్ హత్యలనుగురించి వ్రాసిన ఆ కమీటి రిపోర్టులు 24, 25 లో చదివినప్పుడు ఈ బ్రిటిష్ సామ్రాజ్య వాదులమీద విపరీతమైన ద్వేషం కలిగి వారిని దేశంనుంచి తొలిగించాలనే భావం పరిఢవిల్లింది. ఆ రీతిగా నాలాంటి యువకులను అనేక మందిని స్వాతంత్ర్యోద్యమంలోకి తెచ్చుటకు కారణమైంది. తరువాత 1927లో మద్రాసు కాంగ్రెసులో సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానాన్ని ప్రతిపాధించటం, ఆ సందర్భంలో శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్‌గార్లు తరుణ భారతానికి నాయకత్వం వహించి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నూతన ఆశయాలు భారతదేశం ముందు పెట్టిన సంఘటనలు, మద్రాసులో చదువుకుంటూ, ఆ సందర్భములో కాంగ్రెసు సమావేశానికి హాజరయిన దృశ్యం గుర్తుకు వస్తుంది. 1932లో Round Table Conference నుంచి గాంధిగారు తిరిగి వచ్చేలోపల ఇక్కడ సామ్రాజ్యవాదులు చేసిన చర్యలవల్ల, ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్‌లో జరిగిన రైతాంగం పోరాటానికి నాయకత్వం వహించి శ్రీ జవహర్‌లాల్‌నెహ్రూ నడుపుతున్నప్పుడు స్వాతంత్రోద్యమం పెద్ద ఎత్తున సాగటం మరొక ఘట్టం. 1929లో పంజాబ్‌లో రావి మహానది తీరాన, సంపూర్ణ స్వాతంత్ర్య నినాదాన్ని ఆ కాంగ్రెసుకు జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షులుగా

ఉన్న ఆరోజురాత్రి అందరం శపథం తీసుకొనటం, 1930లో భగత్‌సింగ్, ఇంక మరికొందరిని సామ్రాజ్యవాదులు ఖూనీ చేయడం, దానిమీద దేశంలో జరిగిన ఆందోళన అవన్ని మనకు తెలిసిన విషయాలే. 1936లో లక్నో కాంగ్రెసు సందర్భంలో భారత దేశం స్వాతంత్ర్యంతో బాటు సోషలిజమ్ కూడ ఉండవలసిన అవసరం గురించి జవహర్‌లాల్ గారి ఉపన్యాసం వారు వ్రాసిన "Whither India" అనేది ఆనేక మంది యువకులను పోత్సహించింది. కాంగ్రెసులో ఉన్నవారిని బయటఉన్న వారిని అదివరకు సామ్రాజ్య వాదుల ఆఫీసర్సును వీరోచితంగా ఎదుర్కొంటున్న విప్లవవాదులను సోషలిస్టు మార్గాన్ని తిప్పటానికి అది ఉపయోగపడింది.

ఫాసిస్టులకు వ్యతిరేకంగా ప్రపంచరాజకీయాలతో మన స్వాతంత్ర్య ఉద్యమం కూడా ముడిపడి ఉన్నదని, అందుచేత, ప్రపంచ పరిణామాలతో మనం దూరంగా ఉండటం వల్ల ఆర్థము లేదని ప్రపంచంలో ఫాసిస్టు ఉపద్రవం ఏ రీతిగా జర్మనీ ఇటలీ లలో వస్తున్నదో చూపించి, స్పెయిన్‌లో ఏ రీతిగా వాళ్ళు పాల్గొన్నారో చూపించి, భారతదేశ జాతీయ ఉద్యమాన్ని ప్రపంచ ప్రజాతంత్ర ఉద్యమాలతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలతో దగ్గరి సంబంధాలు ఏర్పాటు చేసేదానికి జవహర్‌లాల్ నెహ్రూ గారి ప్రత్యేక భాధ్యత, ప్రత్యేక నాయకత్వం ఉన్నది అని ఆంగీకరించి, మన జాతీయ ఉద్యమంలో కొత్తమలుపు, కొత్త మార్గము రావటం జరిగింది. ఈ విధంగా వారి ఘటనలు ఎన్నైనా చెబుతూ పోవచ్చును. సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం 39 లో, 42 లో, సామ్రాజ్యవాదుల యుద్ధానికి వ్యతిరేకంగా కృషిచేస్తూనే-ఒక వైపున బ్రిటీష్ సామ్రాజ్య వాదులను దెబ్బకొట్టాలని కృషి చేస్తూనే రెండవ ప్రక్కన ఫాసిస్టులు పోడి పోవాలి అనే దృష్టిని కూడా జవహర్‌లాల్ నెహ్రూ గారు మన దేశంలో మన ప్రజలకు చూపుతూ, యీ రెండింటిని ఎ రీతిగా సమ్మిళితం చేసి తీసుకు పోవాలి అన్నది కూడా వారు మన ముందు పెట్టటం జరిగింది. సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించిన తర్వాత యీ 17 ఏండ్లుగా భారతదేశం ఆర్థికాభివృద్ధికి, జాతీయాభివృద్ధికి ప్రణాళికాబద్ధ ఆర్థిక విధానం అత్యవసరమని, కీలక పరిశ్రమలన్ని ప్రభుత్వ రంగంలో ఉండి, ఆర్థిక విధానానికంత ఆయువుపట్టు అయినటువంటి కీలకస్థానాలన్ని ప్రభుత్వం చేతిలో ఉన్నప్పుడే సామాన్యప్రజానీకానికి అనుకూలంగా ఉండేరీతిగా పారిశ్రామికాభివృద్ధి సాధ్యం అవుతుందని, దానికోసం కృషిచేయాలని, ప్రపంచం శాంతి కాపాడాలంటే దానికి కృషి చేయాలని సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కృషిచేస్తూ, ఇంకాస్వాతంత్ర్యం సంపాదించుకోకుండా, సామ్రాజ్యవాదాలక్రింద నలిగిపోతున్నా వలసదేశాల ప్రజలకు స్వాతంత్ర్యం సాధించేదానికి కృషిచేస్తూ, ఏయుద్ధ క్యాంప్‌లోను చేరకుండా అలీనవిధానం భారతదేశం అవలంబించాలనే విదేశాంగ విధానాన్ని రూపొందిస్తూ, యీ రెండు ప్రధాన అంశాలు మన ముందు పెట్టటం జరిగింది. సోషలిజమ్ తెస్తూ

ప్రస్తుతం సమాజంలో వున్న తారతమ్యాలు తగ్గించాలని 1954 లో ఆవడి కాంగ్రెస్ సమావేశంలో వేసిన సోషలిజమ్ తీర్మానంగురించి అనేకమంది అనేక అర్థాలు చెబుతూ, ఆచరణలో వచ్చేటప్పటికి జవహర్లాల్ నెహూర్రిగారు చెప్పినదానిని మనం ఇంతవరకు ఇంకా అమలుజరపలేనిమాట వాస్తవమే అయినా, వారు మనకు చూపించిన ఆశయాలు మార్గాలు మనముందు ఉన్నవి శ్రీ జవహర్లాల్ నెహూర్రి ఒక పెద్ద ప్రజాతంత్రవాది, ఒక పెద్ద పార్లమెంటేరియన్. దేశంలో ప్రజాతంత్రంగా ప్రజలయొక్క అభిప్రాయాలు తీసుకొని ముందుకు వెళ్ళవలసి ఉంటుంది అనేది వారియొక్క భావము, ఆశయము, ఆది వారి నిత్యజీవితంలో ఎంతో కనబడుతుంది. వారు పార్లమెంట్ ఎడల ఎంతో శ్రద్ధతో, బాధ్యతతీసుకొని ప్రతి పఱలు చేసే విమర్శలకు, అడిగే ప్రశ్నలకు వీలైనంత ఎక్కువగా సమాధానాలు చెప్పి ప్రతిపఱలను, పార్లమెంట్‌ను గౌరవిస్తూ, వారి సలహాలను తీసుకొంటూ భారతదేశంలో ప్రజాతంత్ర సాంప్రదాయాలను, పార్లమెంటరీ సాంప్రదాయాలను ప్రవేశపెట్టటానికి శ్రీ జవహర్లాల్ నెహూర్రి గారు చేసిన కృషి పార్లమెంట్‌లో ఉన్నవారికి ప్రత్యేకంగా కనబడుతూ ఉంటుంది నేను మూడేండ్లు రాజ్యసభలో ఉన్నప్పుడు–ఆది నాకు కనబడింది, వారి యొక్క పుస్తకాలు–వారి ఆత్మచరిత్ర: ప్రపంచచరిత్రలో కొన్ని దృశ్యాలు (గ్లిమ్‌సెస్ ఆఫ్ ది వర్ల్డ్) భారతదేశం యొక్క పునర్దర్శనం (డిస్కవరీ ఆఫ్ ఇండియా) మొదలగునవి చదివినపుడు, వారి ఉపన్యాసాలు చూసినపుడు, వారి ఆశయాలు ఎంతో మహోన్నతమైనవి, వారి సంస్కృతి ఎంత ప్రపంచవ్యాప్తి, విశ్వవ్యాపమైనదీ ఎంత విస్తృతము విశాలమైనదీ అన్న విషయం కూడా మనకు స్పష్టంగా గోచరిస్తుంది. సామాన్య ప్రజలపైన వారికి ఉన్న ప్రేమ, వారిలోని అత్యున్నత శ్రేణిలో ఉన్నటువంటి మానవతావాదాన్ని మనకు గోచరింపజేస్తూవుంటుంది. అందుచేత ప్రజలు యీ శకంలో మహాత్మగాంధీ తర్వాత శ్రీ జవహర్లాల్ నెహూర్రిను ప్రేమించిన రీతిగా మరెవరినీ కూడ ప్రేమించలేదు. వారెక్కడకువెళ్ళినా, ఏ ఉపన్యాసం ఇచ్చినా లక్షలాది ప్రజలు సమావేశమై గంటలకొలది మేచియండి వినటం మనం చూసినపుడు, ఆయన ప్రజలను ఏ రీతిగా తన మానవతా హృదయంతో విశాల హృదయంతో ప్రేమిస్తూవచ్చారో, అదేవిధంగా ప్రజలుకూడ ఆయనను అంతకన్నా ఎక్కువగా ఏరీతిగా ప్రేమించారో–ఆ దృష్టాంతాన్ని మనం మన జీవితకాలంలో చూస్తూవచ్చాము.

ఈ సందర్భంలో ఒకటి రెండు అంశములు–వ్యక్తిగత సంస్కృతి మీముందు పెట్టకుండా ఉండలేను. 1936 లో వారు మద్రాసు వచ్చినపుడు కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుకు ఆహ్వానించాము. ఆయన సంతోషముగా అంగీకరించి, చాలా ఇరుకు మెట్లు అయినా

ఎక్కి, మా గదిలోకివచ్చి, అక్కడ ఉన్న కమ్యూనిస్టు మిత్రులతో ఇతరులతో కొంతవరకు చర్చించి, వారి సందేశం ఇవ్వటం జరిగింది. 1939 లో ఎ.ఐ సి సి. ఎన్నికలు జరిగినపుడు దానికి నిలబడేదానికి అర్హత-అహింసావాదాన్ని పాలసీగా అంగీకరిస్తే సరిపోతుందా? లేక సిద్ధాంతంగా (క్రీడ్‌గా) అంగీకరించాలా? అనే చర్చవచ్చినపుడు కమ్యూనిస్టులు సిద్ధాంతంగా అంగీకరించటంలేదు; కేవలం పాలసీగా అంగీకరిస్తున్నారు; ఆని చెప్పి, నాకు నిలబడటానికి అర్హత లేదని చెప్పి నన్ను రాష్ట్ర కాంగ్రేస్ త్రోసివేసినపుడు, ఆల్ ఇండియా కాంగ్రేస్ వర్కింగ్ కమిటీలో జవహర్లాల్ నెహ్రూ, సుభాష్‌చంద్రబోస్ మిగిలినవారందరు కలిసి ఆది కాంగ్రేస్ విధానం కాదు; దానిలో ఉండేదానికి పాలసీగా అంగీకరిస్తే సరిపోతుందిఅని చెప్పిన ఘటన ఉన్నది. జవహర్లాల్ నెహ్రూ యొక్క మానవతాదృష్టిని, వారి యొక్క పార్లమెంటరీ సంప్రదాయం, ప్రజాతంత్ర వాదాన్ని చూపటానికి, వారు మహోన్నత మానవుడు అని చెప్పటానికి నేను యీ ఉదహరణలు చెబుతున్నాను. 1953 లో రాజ్యసభలో ఒక సమస్య మీద వారికి నాకు చాలా తీవ్రమైన ఘర్షణ, వాగ్వివాదం జరిగింది. ఆ రోజు సాయంకాలం ప్రెసిడెంట్ భవనంలో "At Home" ఉంది. దానికి ప్రధానమంత్రిగారు పార్లమెంట్ సభ్యులుగా మేముకూడ వెళ్ళాము. వారు నన్ను చూడగానే వద్దకు వచ్చి కౌగలించుకొని "We had rash discussion in the morning" అని చెప్పి నవ్వుతూ-అదంత జరిగిపోయినట్లుగా, ఆయిపోయినట్లుగా మరల మామూలుగా ఉన్నరీతిగా పలుకరించిన ఘటన ఉన్నది. వారితో నాకన్నా ఇంకా హెచ్చు పరిచయం ఉన్నవారికి ఇట్లాంటి ఘటనలు ఇంకా ఎన్నిఅయినా ఉండవచ్చును. శ్రీ జవహర్లాల్ నెహ్రూ అస్తమయంలో భారతదేశ చరిత్రలో గాంధి-నెహ్రూ శకం పూర్తి అయినది. భారతదేశచరిత్రలోని ముఖ్యమైన శకములలో ఒక ముఖ్యమైన శకం అయినటువంటి గాంధీ-నెహ్రూ శక-సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించిన శకం. భారత దేశ పునస్సంఘటనకు జాతీయ అభివృద్ధికి ఆధునిక పద్ధతులలో పునాదులు వేసిన యీ శకం-వారితో పూర్తిఅయినది. వారు మనమీద పెట్టిన బాధ్యత ఎంతోఉంది. వారు మనముందు పెట్టిన ఆశయాలను మనం నెరవేర్చవలసిఉంటుంది. మన భారతదేశంలో పారిశ్రామికాభివృద్ధి, జాతీయాభివృద్ధి కావాలంటే, విదేశ సామ్రాజ్యవాదుల యొక్క ఆర్థికప్రాబల్యము, ఆర్థిక పట్టు ఇంకా ఉన్నమేరకైనా తుడిచిపెట్టివేయవలసిన కర్తవ్యాన్ని నెహ్రూ పదేపదే చెప్పారు. "మనం రాజకీయ స్వాతంత్ర్యం సాధించాము; మనం మన కాళ్ళమీద నిలబడే పరిస్థితి వచ్చేదాకా, మన ఆర్థిక స్వాతంత్ర్యం కోసం సంపూర్ణంగా కృషి చేయాలి" అని వారు చెబుతూవచ్చారు. భాషారాష్ట్రాల నిర్మాణం విషయంలో ముందు కొంత వెనకాముందు తొక్కినలాడినా, భాషారాష్ట్రాల నిర్మాణమే

భారతదేశ ఐక్యతను మార్గమని వారు గుర్తించి, శ్రీ పొట్టి శ్రీరాములు మరణానంతరం వెనువెంటనే ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుచేయటానికి, అదేవిధంగా తర్వాత భాషాప్రయుక్త రాష్ట్రాలు నిర్మించటానికి, దాని ననుసరించి ఆంధ్రప్రదేశ్ స్థాపించటానికి అంగీకరించటం జరిగింది. ఆవిధంగావారు భాషారాష్ట్రాలు ఏర్పాటుచేయటం జరిగింది.

అలాంటి సమైక్యతతో భాషాప్రయుక్త రాష్ట్రాలు మొదలైనవి భారతదేశంలో అభివృద్ధి గాంచుతూ భారతదేశమంతా సమైక్యంగా ముందుకు వెళ్ళేదాని కోసం వేసిన పునాదులు కూడమనం ముందుకు తీసుకు పోవలసి ఉంటుంది శ్రీ నెహ్రూగారు మన ముందు పెట్టిన కర్తవ్యాలను నెరవేర్చే దానికి సర్వవిధాల కృషిచేయాలని, మాపార్టివారు ఆ ఆశయాలను నెరవేర్చే దానికోసం శాయశక్తులా కృషి చేస్తామని, అందుకోసం కృషిచేసే అన్ని పార్టిలతో అన్ని శక్తులతో కలిసి పని చేస్తామని చెపుతున్నాను ఏమైనా ఆయన మహానాయకుడు మహోన్నత మానవుడు. బుద్ధుడు, అశోకయుగాలతో పోల్చదగినటువంటిది ఈయుగం: బుద్ధుడు, అశోకుడు మొదలగు వారితో పోల్చదగనటువంటి మనుష్యులు మహాత్మ గాంధి, శ్రీ నెహ్రూ. ఆశకం పూర్తి అయింది. అలాంటి నెహ్రూ గారిని మనము పోగొట్టు కొన్నాము. ఆబాధ్యత మేనం నిర్వహించ వలసి యున్నది. దానికి కృషి చేస్తామని చెప్పుతూ ప్రభుత్వం తరపున ప్రతిపాదించిన తీర్మానంతో పూర్తిగా ఏకీభవిస్తూ వారికి మరొక పర్యాయం జోహారులు అర్పిస్తూ శెలవు తీసికొంటున్నాను.

Sri K. V. Narayana Reddy (Kamalapur) : Mr. Speaker, Sir, while associating myself with the sentiments expressed by my honourable colleagues at the passing away of our beloved Prime Minister, an illustrious countryman and the chief architect of India's secular democracy, Pandit Jawaharlal Nehru, I will add a few words to the resolution just moved by the Hon'ble Revenue Minister.

Our estimation of Panditji's life, character and genius, our sense of bereavement to the country and the world at large would be consigned to history to cherish the memory of a great and good man. We have lost Panditji for ever. To recount the series of his services is indeed difficult. His intellectual and public display were immensely superb. He was an eminent parliamentarian and

also was the leading statesman of the world and it would not be easy to recall any parallel in the biography of the illustrious men of the world. I cannot attempt to sum up the aggregate of the services of Pandit Nehru. It is really impossible at this juncture for me to do. But it is not too much to say, Sir, that we have the privilege of associating ourselves with Nehru Era and we cannot imagine as to what extent had Nehru with his acts, words, thoughts and the events of his life associated himself for ever in the memory of all of us, with every historical effort, with every glory, with every great name and fundamental institution - which are perfectly of Nehru and India and which are secular and humanistic. I say, Sir, Nehru was a great democrat and I cannot easily forget with what affection, admiration and confidence he spoke to me in an interview, he admitted to me in 1953, at his residence. He spoke of politics; we discussed the problems of education and educators and several other topics which formed the discipline of social man. He was really a great man and I cannot forget this.

Again, Sir, I should say that the one great tendency of Panditji's life and character was to elevate the whole tone of public mind. It was the greatest achievement of Pandit Nehru and he did it throughout his public life and we cannot forget this. And again, Sir, it is not easy to imagine how the United Nations could develop to its present stage without the positive and constructive contribution by India under the able guidance of Pandit Nehru. Nehru was the author of Panch Sheel and through it he did much to make the non-alignment of new nations recognised and respected. Panditji's foreign policy was such that he won respect in Washington as well as in Moscow. It was a great achievement of Panditji and he was a source of inspiration to all Afro-Asian countries. Finally, Sir, the finest of tributes that poured in thousands

at the death of Nehru from various countries are the acknowledgement of Panditji's deep attachment to liberal and humanist ideals; and in the briefest tribute that I had an opportunity to pay in this August House, I would only impress upon my hon. colleagues that we should love to follow Nehru. The United Democratic Front conveys its deep sympathies to Smt. Indira Gandhi and the members of the Nehru family.

శ్రీ జి. లచ్చన్న (సోమ్‌పేట) :— అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఈనాడు ఒక్క భారతదేశమే కాదు. ప్రపంచంలో ఉన్నటువంటి ప్రజాకోటి యావత్తు ఆయన యొక్క గొప్పతనాన్ని, వ్యక్తిత్వాన్ని గురించినటువంటి విషయం లోకవిదితమే. మహాత్మగాంధి తదనంతరం జరిగినటువంటి చరిత్రలో ఒక పెద్ద దుస్సంఘటన అని ప్రత్యేకంగా చెప్పి పలసిన అవసరం లేదు. తమ ఆశయాలను, సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడమే వారిలో ఉన్న ప్రత్యేకమైన విషిష్టత. గాంధిగారి యొక్క ఆశయాలతో, సిద్ధాంతాలతో 100 కి 100 పాళ్ళు ఏకీభవించక పోయినప్పటికి, పరస్పర విరుద్ధమైన భావాలు ఉండి, విమర్శలు చేస్తున్నప్పటికీ గాంధీమహాత్ముని కూడ ఆకర్షించుకొని తన వారసులు నెహ్రూగారే నని గాంధిగారిచేత ప్రకటింపచేసుకోవడం అంటే అదే ఆయనలో ఉన్నటువంటి ప్రత్యేక వ్యక్తిత్వం, పరిణితి అని మనం చెప్పక తప్పదు. ఆయన ఆ విధంగా గాంధిగారి వారసుడుగా ప్రకటింప చేసుకొని భారత జాతికి 17 ఏండ్లు ఏకైక నాయకత్వం పహించడం అనేది ప్రపంచ చరిత్రలో యింతవరకు ఏదేశంలో ఎప్పుడూ జరగలేదు అని నావిశ్వాసం. ఒక వ్యక్తి తన పార్టీనే కాకుండా, తన దేశాన్నేకాకుండా ప్రపంచంలో ఉన్నటువంటి అన్ని దేశాలలో ఏపార్టీవారైనా, ఆయన భావాలను, ఆయన సిద్ధాంతాలను వ్యతిరేకించి, ప్రతిఘటించినప్పటికి, అందరిని ఆప్యాయంగా ఆకర్షించుకొని ఒక మహావ్యక్తిగా గుర్తించబడినటువంటి వ్యక్తి, గాంధిగారి తదనంతరం భారతదేశ చరిత్రలో నెహ్రూగారే ప్రథములని చెప్పకతప్పదు అటువంటి మహానాయకుడు, తన యొక్క ఆరోగ్యం కాపాడు కోవడంలో చాల గొప్ప క్రమశిక్షణ కలిగి నియమ బద్ధమైన జీవితాన్ని సాగించుకుంటూ, ఆరోగ్యానికి ఏ విధమైన లోటు రానీయకుండా కాపాడుకుంటున్న వ్యక్తిగా పరిగణింపబడి మన నెహ్రూగారు ఆకస్మికంగా ఈ జబ్బుకు గురికావడం జరిగింది. అయినప్పటికి పూర్తిగా కోలుకుంటున్నారు, పరవాలేదుఅని అనుకున్నాము. మా వారసుడుగా ఎవరిని నియమిస్తారు అని అడిగితే నేను ఇంకా చాల

కాలం బ్రతికి ఉంటానని బొంబాయిలో ప్రకటించిన వారం రోజులలోనె ఈ దుస్సంఘటన ఏర్పడడం మేఘాలులేకుండా ఆకాశం నుంచి పిడుగుపడినంత దుఃస్సంఘటన వంటిదని చెప్పక తప్పదు. ఈ పరిస్థితిలో ఆయన వక్తిత్వం గూర్చి గాని, ఆయన ప్రతిభను గూర్చి గాని ప్రత్యేకంగా చెప్పవలసినది, ఒకరుతెలుసుకోవలసినది లేదని నా విశ్వాసం. విధానాలలో తేడాలు వుండవచ్చు ఆయన రాజకీయ జీవితం చూస్తూ వుంటే విదేశాలలో బారిస్టర్ పరీక్షలలో నెగ్గి భారత దేశానికివచ్చి కాంగ్రెసు, రాజకీయాలలో ప్రవేశించకముందే ఉత్తర ప్రదేశ్‌లో రైతుల యొక్క యిబ్బందులను, బాధలను తెలుసుకుని ముందురైతు ఉద్యమంలో ప్రవేశించి, కృషిచేసి రైతులయొక్క విశ్వాసాన్ని, అభిమానాన్ని చూరగొన్నవ్యక్తి ఆయన, తన 17 ఏండ్ల రాజకీయ పరిపాలనలో, కడసారి జీవితములో రైతులకు ఆందోళన కలుగచేసే సంఘటనలు వచ్చినప్పటికి విధానాలలో భిన్న అభిప్రాయాలు, భేదాభిప్రాయాలు వున్నప్పటికీ, వారు తన ఆశయాలు, ఉద్దేశాలు నెరవేర్చడానికి, ఏమైనాసరే ఈనాడు కాకపోతే రేపు ఆయినా సరే అందరినీ ఒప్పించ వచ్చుననే స్థిరసంకల్పంతో కృషిచేశారు. సహకార ఉద్యమం, 17వ రాజ్యాంగ సవరణ యీ రెండు విషయాలూ దేశంలోని యావన్మంది ప్రజలను ఆందోళన పరుస్తున్నా, ఆయన తాను ఆశించిన సామ్యవాదానికి యిది అవసరమని భావించి కొనసాగిస్తున్న సమయంలో దేశానికి యీ ప్రమాదం సంభవించింది. ఒక ప్రక్క నెహ్రూగారి అంత్యక్రియలు జరుగుతువుంటే, మరొక ప్రక్కన వారి కడసారి కోరిక ఆని 17వ రాజ్యాంగ సవరణలు పార్లమెంటు ఆమోదించడం జరిగింది. దాని పరిణామాలు చరిత్రలో ఏవిధంగా వుంటాయో వేచి చూడవలసి వున్నది. ఆయన గనక బ్రతికి వున్నట్లయితే ఏనాటికైనా తాను పొరపాటు పడినానని గుర్తిస్తే దిద్దుకొన గల శక్తి సామర్థ్యంవున్న మహానీయుడాయన. ఆయన సజీవులైవుంటే అది తప్పక సాధ్యమై వుండేదనే విశ్వాసం మాత్రం లేకపోలేదు. గాంధిగారి మరణానంతరం ఆయన ఆశయాలను సాధించడానికి పూనుకొనడమే ఆయన పట్ల భారత జాతి కృతజ్ఞత ప్రకటించడమని ఏలా అనుకున్నామో, అదేవిధంగా నెహ్రూగారి ఆశయాలు సాధించడానికి, పూనుకొనడం ప్రస్తుత నాయకత్వం అనేది యీ తీర్మానంలో చేర్చితే బాగుంటుంది. దేశంలో విభిన్న మార్గాలున్నప్పటికీ, అన్నింటినీ దేశాభిమానంతో, అన్ని శక్తులను సమన్వయపరచి, సామాన్య మానవుని-వ్యక్తి స్వేచ్ఛకు, వాక్ స్వాతంత్ర్యానికి తగు ప్రాతిపదికలపై ముందుకు వెళ్ళడానికి తగు ధైర్యం, పట్టుదల, కట్టుబాటు మన దేశీయ నాయకత్వానికి భగవంతుడు ప్రసాదించాలని, మన ప్రధాని ఆత్మకు భగవంతుడు శాంతి కలుగ చేయవలసినదిగా కోరుతూ వారి కుటుంబమునకు సానుభూతి తెలిపే నిమిత్తం ప్రవేశ పెట్టబడిన యీ తీర్మానముతోనేను హృదయ పూర్వకముగా ఏకీభవిస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం (మాడుగుల) :— అధ్యక్ష, సరిగా నెల రోజుల క్రిందట, మే 27 ఉదయం—మామూలుగావుండి ఉదయం మా ఇంటి ఆవరణలో పూల మొక్కల ఎదట కూర్చోవడం ఆలవాటు—మల్లెపూల పొద ఒకటి ఉన్నది. ఆరోజు ఉదయం మల్లెపూలు విడినట్లుగా నాకు కనిపించలేదు. గతరోజున పోసిననీరు తక్కువ అయినందువల్ల కాబోలు అనుకున్నాను, అదికోకిలలకు చివరికాలం, అయినప్పటికి ఒక్కకోకిల స్వరమూ వినిపించేది. ఆరోజున వినిపించలేదు. గదిలైపు తిరిగాను, అక్కడ ఒక సరస్వతీ పటంవున్నది. గదితలుపుతీసేటప్పటికి దీపం వెలుగుతూ వుండేది, ఆరోజున వెలుగు కనిపించలేదు. ఇదంతా, యేమో విద్వత్తు, చబలలక్షణ మేమో అనుకున్నాను. మరునాడు హైదరాబాదులో ఒకసమావేశమున్నది; బయలు దేరాను రైలులో, ఢిల్లీలో ఏమిజరుగుతున్నదో తెలీదు, ఎందుకంటే డెహ్రాడూన్‌లో ప్రధాన మంత్రిగారు వున్నారు, ఆబాల్యమిత్రులు శ్రీ ప్రకాశగారిని చూసినాడు అని పత్రికలలో చూశాము విన్నాము, కాని, సామర్లకోట దాటిన తర్వాత రైలులో ఎవరో వచ్చి హఠాత్తుగా "నెహ్రూగారు పోయారు" అన్నారు. నెహ్రూగారు పోయారు అంటే "ఏ నెహ్రూగారు" అన్నాను. "ప్రైమినిస్టర్ నెహ్రూగారు" అన్నారు. ఏమిటిదంతా, ప్రైమినిస్టరు గారు పోవడమేమిటి? ఆమాటవినగానే గుండెలో పిడుగు పడినట్లయింది. చేతిలో పుస్తకం జారి పడిపోయింది. ఎప్పటెప్పటివో పాత దృశ్యాలు జ్ఞాపకం వచ్చాయి. మామూలుగా తలుపువద్దకూర్చుని ప్రతిసారి గోదావరిని చూడడం ఆలవాటు. ఆరోజు గోదావరి కనిపించడం కూడా లేదు. పాతచరిత్ర తెలిసినంత వరకు అవేదృశ్యాలు ఆరోజున కనిపిస్తున్నాయి. 1927వ సంవత్సరంలో ఆయన నాకు బాగా దగ్గరగా వుండడం తటస్థించింది, అప్పుడే ఆయన "League of oppressed nations" బ్రసెల్స్‌లో జరిగిన Conference చూసివస్తున్నారు. 27వ సంవత్సరం చెన్నపట్నంలో కాంగ్రెస్. ఆకాంగ్రెసుకు ఆయన వస్తున్నాడు. మాకు మోతీలాల్ నెహ్రూగారంటే హెచ్చుఅయిన గౌరవంఉండేది ఆరోజుల్లో ఆయన హిమవత్పర్వతమంత ఎత్తయిన కీర్తితోవుండేవారు దేశంలో. ఆయన కొడుకు, నెహ్రూగారు, వస్తున్నాడు అంటే అదిఒక మహనీయమైన ఆనందం, గౌరవంకలిగి మేమంతా స్టేషన్‌కు వెళ్లాం. ఏమి విగ్రహం! ఆంతకు పూర్వం 23వ సంవత్సరంలో ఒకమారు ఆయనను సందర్శించే అవకాశం నాకు కలిగినది, మాట్లాడే భాగ్యం మాత్రం దొరకలేదు. 27లో నెహ్రూగారు వస్తున్నారు అని తెలిసి యావన్మందిమి ప్లాట్‌ఫాం మీదకి వెళ్ళేప్పటికి మల్లెపూలు మూటకట్టినట్లుగా ఆయనరూపం కనిపించినది. ఆయనది అతిసౌకుమార్యమైన హృదయం. పెద్దవయస్సులోవున్న ఇంతెవరికీ అటువంటి హృదయం వుండదని నేను అనుకోము. హృదయానికి తగిన రూపం, రూపానికి తగిన భాషా సౌమ్యత. భాషాల్లోకూడా ప్రతిదినం పెరుగుతున్న నవ్యత. ఒకప్పుడు

ఆయన చెప్పిన విషయమే తిరిగి చెబుతున్నప్పటికీ నూతనమైన సౌరభం వచ్చేది. అటువంటి ఆయన మనలను వదిలి వెళ్లారంటే—రెవిన్యూమంత్రిగారు చెప్పినట్లుగా—ఒక పెద్ద అఖాతం ఏర్పడింది. గత వెయ్యి సంవత్సరాలలోను మహాత్ముడు తప్ప యింతటి ఘనమైన పురుషుడు మనదేశంలో పుట్టాడా అనిపిస్తుంది. ఆయన యొక్క ఘనతతో దేశం యొక్క ఘనతను పెంచాడు. కాని, ఆయన ఘనతతోపాటు దేశం యొక్క ఘనతకూడా ముందుగానే వెళ్లింది. మనదేశం యొక్క కీర్తిని, ప్రతిభను ఎంతో ఉన్నత స్థాయికి ఆయన తీసికెళ్లారు.

ఆయన మనకు యిచ్చిన బలాన్ని, యశస్సును ఆదాయపరచుకొని, సద్వినియోగం చేసుకునేభారం మనందరిపైనకూడ వున్నది. ఆయన అన్వయం—మోతీలాల్ నెహ్రూ వంశమని చెప్పాను. త్యాగాల మూర్తీభవించిన కుటుంబము వారిది. తల్లి తండ్రి, అప్పచెల్లెళ్లు—యావన్మంది కూడ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నవారే. పెద్దవారు కదాయని వారు గొప్పగా వెళ్లలేదు. అనేకమైన బాధలకుకూడ లోనైనది వారి కుటుంబం. అటువంటి కుటుంబములో శ్రీ నెహ్రూగారు పుట్టినారు. నేను మొదటె చెప్పినట్టు—మోతీలాల్ నెహ్రూగారు గొప్పవారంటే కొడుకుకూడ అంత గొప్పవాడవుతాడా అనుకోవడం సహజం కాని ఆ తండ్రికిమించిన కొడుకు పుట్టడం మనదేశంయొక్క భాగ్యం. ఆయన బ్రహ్మాండమైన రచయిత. అనేకదేశాలలో ఆయన గ్రంథాలు అనువాదమైనాయి ఆయనకు చాల హెచ్చు అయన రాయల్టీవ్ వచ్చే వన్న సంగతి మన యావన్మందికీకూడ తెలుసు. ఆ పుస్తకాలలో వారి ఇంగ్లీషు చూచినట్లయితే హిందూ దేశంలో పుట్టిన భారతీయుడు వ్రాసిన ఇంగ్లీషు యాదిరిగా కనుపించదు. కేవలం ఇంగ్లండులో పుట్టిన, ఇంగ్లీషువారు వ్రాసిన ఇంగ్లీషుమాదిరిగానేవుంటుంది. ఏమీ క్లిష్టముగా వుండదు. చాల సరసమైన భాష, చక్కనైనభాష, ఇడియోమేటిక్‌గా వుండేభాష. ఆయన పెద్ద డెమొక్రాట్ అని ఇందాక మీరు చెప్పారు. ఆయన బిగ్గెస్ట్ డెమొక్రాట్ ఇన్ ది వరల్డ్ అని నేను చెప్పగలను. డెమొక్రసీవల్ల కొన్ని యిబ్బందులున్నాయి. తొందరగా పనిచేయదలచుకున్నవారికి, తొందరగా కార్యసిద్ధి కావాలనుకునే రాజకీయవేత్తలకు డెమొక్రసీవల్ల కొంత అడ్డు వస్తుంది. ఇంతేకాక, డెమొక్రసీకి కూడ—నిరోధమైన శక్తులు వున్నట్లయితే వాటివి తొందరగా అణచివేసి ముందుకు వెడదామనే వుద్దేశం కూడ రాజకీయవాదులకు వుంటుంది కాని ఆయన ప్రజాస్వామ్య సూత్రాన్ని అంగీకరించినాడు. దానివల్ల, ఎన్ని యిబ్బందులొచ్చినప్పటికీకూడ ఏసమయంలోకూడ, ఆ సూత్రాన్ని ఎప్పుడూకూడ భంగపరచేవిధంగా ప్రవర్తించలేదు. ఆ కారణం చేతనే, మనదేశంలో మిగిలినయిబ్బందులు ఏవిధంగా వున్నప్పటికీకూడ, రాజకీయంగా ఎన్ని పక్షాలు అభిప్రాయాలోకి వచ్చినప్పటికీకూడ—వాటన్నిటికీకూడ ఆయన

వుండడం వల్లనే ఆ అవకాశం కలిగింది కాని నిజంగా జవహార్లాల్ నెహూర్గారు కాక మరొకరు యీ పదిహేడు సంవత్సరాలు రాజ్యాధినేతగావున్నట్లయితే ప్రజాస్వామ్యం యింత హెచ్చుగా ప్రవర్ధిల్లునా లేదా అనేది చాల అనుమానమైన విషయం. ఆయన చాలసౌమ్యత కలిగిన మనిషి. ఒక సంఘటన ఉదాహరణగా చెబుతాను. 1936 వ సంవత్సరంలో ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ మీటింగు అవుతోంది అప్పుడే ఆయన యూరప్‌నుంచి తిరిగివచ్చారు, ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీలో ప్రసిడెంటుగా కూర్చుని వున్నారు. మామూలు కార్యక్రమం అవుతోంది. ఒకరు మాట్లాడుతున్నారు, ఆయన ఉపన్యాసం పూర్తి అయిపోయింది. ఆయన కాగితాలు చూచుకుంటూ కూర్చోవడంవల్ల తరువాత ఎవరుమాట్లాడాలో పిలువలేదు. ఇంతలో ఒక అబ్బాయితిన్నగా మైక్రోఫోన్ దగ్గరకు వచ్చి ఉపన్యాసం మొదలుపెట్టారు, రెండు మాటలు చెప్పగానేకొత్త శబ్దం ఆయన చెవినపడేసరికి కోపం వచ్చింది. చాలకోపం తెచ్చుకొని ఆకుర్రవానిని అక్కడనుంచి పంపించేశారు. ఇది అయినాక మనమంతా సమానులంకదా, ఆ మాదిరిగా పంపించడం న్యాయం కాదని కొంతమంది చెప్పారు. నెహూర్గారు ఆవ్రొద్దుట ఏమీ మాట్లాడలేదు. మధ్యాహ్నం మళ్లా సెషను అయ్యేసరికి ఆయనవచ్చి అక్కడ నుంచుని—ఆరోజుల్లో చిన్న చిన్న ప్లాట్‌ఫారములు వుండేవి. మేమంతా దగ్గరగా వుండేవాళ్లం. అప్పుడు ఆయనరెండు కళ్లవెంట నీళ్లు వస్తున్నాయి. మేమంతా ఏమిటా అని చూచాము. అప్పుడు ఆయన యిలాఅన్నారు. "In the morning I have behaved like a brute I apologise to you and every one. Kindly excuse me" ఇతరులకు ఏవిధంగానైన-మనసుకు బాధ కలిగించినవారు తిరిగి ఆవిధంగా కళ్లమ్మట నీళ్లు పెట్టుకొని చెప్పిన మహానాయకుడు తిరిగి మనదేశంలో పుడుతాడని అనుకోను. పుట్టితే చాల సంతోషమే, ఆయన హృదయం వెన్నముద్దవంటిది. 1928 లో ఆయన కాంగ్రెసుకు జనరల్ సెక్రటరీ అయ్యారు. వెంటనే చురుకుగా పనిచేయడంకోసం ఇండిపెండెన్స్ ఆఫ్ ఇండియా లీగ్ అని ఒకటి స్టార్టచేశారు. 1922 లో సివిల్ డిజాబిడియన్స్ మొమెంట్ ఆపుచేసినతరువాత కాంగ్రెసు మితవాదంగా పోతోందిఅని, పాతబడిపోయే స్థితివుందని, జనరల్ సెక్రటరీ అయిన వెంటనే ఇండిపెండెన్స్ ఆఫ్ ఇండియా లీగ్ స్టార్టుచేశారు. మనపెద్దలు అందులో చాలమందివుండేవారు. నేతాజీ సుభాష్ బోస్, డాక్టర్ పట్టాభి సీతరామయ్యగారు, బులుసు సాంబమూర్తిగారు—మేమంతా ఆటువైపే వున్నాము. ప్రప్రథమంలోనే దేశమంతటికికూడ రాబోయేనాయకుడు ఎటువంటివాడో ప్రకటితమయ్యేటట్లు ఆ సమయంలో వారు ఆ కార్యక్రమాలు నడిపారు. అంతట్లో బ్రిటిష్ గవర్నమెంటు మీరు మాందువుట్టు, ముస్లిములు—మీలో ఐక్యతలేదు కాబట్టి మేము పోయి చేయగలమనే వాదన తెస్తే దానికి జవాబుగా మనవారు యూనిటీ కాన్ఫరెన్సు పెట్టారు. నేషనల్ కాన్ఫిటూషన్ అని ఒకటి నిర్మాణం చేశారు. దానికి మోతీలాల్

నెహ్రూగారు ప్రసిడెంటు. అందుచేత నెహ్రూ కాన్‌స్టట్యూషన్ అన్నారు. అది చర్చకు వచ్చినప్పుడు—అందులో Established titles shall be guaranteed అనే క్లాజు మాకందరికి అర్థం కాలేదు. వెంటనే ఆయన స్మరణకు వచ్చింది. Established titles shall be guaranteed వుంచే ఆయన దాన్ని ఇంప్లికేషన్స్ అన్నీ సభముందు expound చేసేసరికి సభలోవున్న యావన్మందీకూడ—ఆస్థులున్నవారు, జమీందారులు, తాలుకదారులు తప్ప మిగిలిన యావన్మందీకూడ జవహర్లాల్ నెహ్రూ పక్షం అయిపోయారు. అప్పటినుంచి వారికి మనదేశంలో సామ్య వాదం నిలబెట్టాలని వుండేది. ఎంతవారు ఎదురైనప్పటికీకూడ నిలబడి దానికి కావలసిన మాటలేకాక చేతలుకూడ చేయడానికికూడ ఎప్పుడూ సిద్ధంగా వుంటూవుండేవారు. ఆయన మాట్లాడెదానిని కాదని చెప్పడానికి సిద్ధంగా వున్నవారెవరుఁ పండిట్ మెతీలాల్ నెహ్రూగారు, అన్సారీగారు, రాజగోపాలాచారిగారు, పటేలుగారు, రాజన్‌బాబుగారు, సర్ ఆలీఇమామిగారు, తాలూక్‌దార్లు, మన మహారాజులు—యావన్మందికూడ ఆక్కడ కూర్చున్నారు. అది యూనిటీ కాన్ఫిరెన్స్. జిన్నాగారు ఏదోఒక కేసు విషయమై పారిపోఎక్కడకో వెళ్లారు కాని అన్ని ఎక్షాలవారు అక్కడ హజరైనారు. దేశంలోవుండే వశీకరణశక్తి అంతా జవహర్లాల్ నెహ్రూగారి వాక్కులో ప్రవేశించినమాదిరిగా అయిపోయిందప్పుడు. తిరిగి వారికి జవాబు చెప్పడానికి ఎవరికీ శక్తి లేకపోయింది. తరువాత కొంతమంది మనుషులు మీరు చెప్పాలి, మీరు చెప్పాలి అని మెల్లమెల్లగాఅనుకున్నారు కాని ఏ పెద్దలూ కూడ చెప్పడానికి అంగీకరించలేదు ఎందుచేతనంచే వారు చెప్పినది సత్యం, సత్సంకల్పంతో చెప్పినటువంటిది. ఋజుత్వంతోకూడుకున్న భాషావేగాన్ని ఎవ్వరు కూడ ఆపడానికి ఆరోజున శక్తి లేకపోయింది. ఆయన అంత చక్కగా మాట్లాడారు. ఆనాడే దేశమంతటికీకూడ నూతనమైననాయకుడు వచ్చాడని, కొత్త సూర్యుడు ఉదయిస్తున్నాడని దేశమంతటిలోకూడా ప్రకటితమైపోయింది. ఇది అయిన వెంటనే కాంగ్రెసు వచ్చింది, మరొక మూడునెలలలో, మహాత్మాగాంధిగారు బ్రిటిషు గవర్నమెంటువారికి రెండేళ్లకైము యివ్వాలన్నారు. యీ కాన్‌స్టిట్యూషన్ వారు అంగీకరిస్తే, లేకపోతే రెండేళ్లు అయిన తర్వాత ఇండిపెండెన్స్ డిక్లేర్ చేసి తగిన డైరెక్ట్ యాక్షను తీసుకుందామన్నారు. నెహ్రూగారు, నేతాజీ తక్షణమే ఇది ఆరంభం కావాలన్నారు. కలకత్తా కాంగ్రెసులో ఇది ఒక మహా యుద్ధమైపోయింది, లక్షలకొలది ప్రజలు వచ్చారు, ఎక్కడా తీర్మానం కాలేదు, పాంధమూర్తిగారు నెహ్రూను పిలచి పీతండ్రి కాంగ్రెసు ప్రసిడెంటు, పీవు జనరల్ సెక్రటరీగా వున్నావు. మనమంతా ఏకంగా వున్నాము. ఈనాడు మెజారిటీ వున్నట్లు కనిపిస్తోంది. అయితే యిది సూరత్ కాంగ్రెసు మాదిరి అయిపోవడానికి సిద్ధంగా వున్నది. పీవు అంగీకరించి మావైపు వుంటావా లేక తర్కవితర్కాలలోకి పోతావా అని ఇండిపెండెన్స్ డిక్లే

పెద్దసభలో అడిగారు. నేను ఏమైనా సరే అన్నమాటకు వెనక్కు వెళ్లేవాడనుకాననే సంగతి సీకింతవరకు తెలియలేదా అని నెహూర్ గారు అడిగారు, ఎక్కడ లొంగి పోలేదు.

తరువాత 1929వ సంవత్సరం మనం time ఇవ్వడం జరిగింది. తరువాత indipendence శకం ఆరంభమైనది. 1914లో గాంధీ గారు ఇండియా వచ్చారు. ఆయన రావడం, తరువాత గోఖలే, తిలక్ గార్లు పోవడం, తరువాత Fassive resistance movements, జలియన్ వాలాబాగ్ ట్రాజెడీ ఇవన్నీ అయిన తరువాత, కాంగ్రెసు ఉద్యమం ఆరంభమైనది. Civil disobedience ఉద్యమం తరువాత 1930వ సంవత్సరంలో ప్రప్రథమంగా స్వాతంత్ర్యం అనే పదం వాడారు. అప్పటి నుంచి 17సంవత్సరాలు ఆయే సరికి మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. అది ఒక యుగం, మరొక 17 సంవత్సరాలైనది. ఇది నెహూర్ యుగం; నెహూర్ అస్తమించారు. ఈ 17 శతాబ్దంలో ఏమి వున్నదో జ్యోతిష్యులు ఏమైనా చెప్పాలి. ఈ మోస్తరుగా 17 సంవత్సరాలు వెళ్లాయి. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జవహర్‌లాల్ నెహూర్ గారి పేరు ఇండియాలో ఇమడలేదు. భారతదేశం చాలా చిన్నది అయిపోయింది, ఆశియా ఖండం కూడా చిన్నది అయిపోయింది, ఖండ ఖండాంతరాలకు నెహూర్ గారి పేరు వెళ్ళింది, అంతరిక్ష మార్గాన నెహూర్ గారి పేరు ఎక్కడకువెళ్ళినా శాంతి దూత అనే మాట విన్పించింది ఎంత కష్టంలో ఉన్నా ఆయన మనస్సు చలించ లేదు. పెద్దలు, వయో వృద్ధులు అయినవారు మీ ఫారిన్ పాలసీ మానుకోవాలి, ఎవరితో ఒకరితో కలిసి పోకపోతే మనం ఆహుతి అయిపోతాము, బలవంతుల యొక్క కోపాగ్నికి మనం ఆహుతులమై పోతాము అని చెప్పినా, ఆయన డెమాక్రసీకి ఏ విధంగా పట్టు పట్టాడో, అదేవిధంగా Non-alignment విషయంలో కూడా పట్టుపట్టాడు. ప్రపంచంలో ఆమోస్తరుగా ధైర్యంగా, దృఢనిశ్చయంగా ఉండడం చాలా కష్టం. నిజంగా మనకు సైనికబలం చాలాతక్కువ. భారత దేశం పురాతన దేశం, మనం పురాతనమైన నాగరికతతో కూడుకున్న వారమనే తప్ప ఇప్పుడున్న ప్రకృతి పరిస్థితులలో చూస్తే పెద్దపెద్దరాజ్యాలముందు మనం చిన్న వాళ్ళమే, అయినప్పటికి ఆయన మనస్సు చలించలేదు. చివరిరోజువరకు మీరుమీరు దెబ్బలాడుకుంటూంటే అందులో కాని ఇందులో కాని ఎవరి వాంఛలు తీర్చడానికి కాని ఎవరి వాంఛలు అణచడానికి కాని ఎందులోను ఉండము, 1947లో అనుకున్నట్లే Non-alignment నే పట్టుకుని ఉంటామని దృఢ నిశ్చయంతో ఉండడం చరిత్రకారులు ఇటు పైన సువర్ణాక్షరాలతో వ్రాసే విషయంకాని ఘరోకటికాదని మనవి చేస్తున్నాను. కాంగ్రెసులోని వారందరికి మొదటి నుంచి తెలుసు—కాంగ్రెసులో గంగా, యమున మోస్తరుగా

రెండు వాదాలు ఉండేవి, మహాత్మాగాంధీజీ వాదం గంగాజీ అనుకుంటే నెహ్రూగారి వాదం యమునాజీ ఆవిధంగా భేధం ఉండేది మేమందరము గాంధీగారి యెడల ప్రేమతో ఉన్నా, వారిలో చాలా మంది గాంధీ గారు చెప్పిన దానిని తు చ తప్పకుండా సమరించే వారు. గాంధీ గారి యందు భక్తి యుంచి విశ్వాసం ఉంచి ఆయన చెప్పిన దానిని విమర్శనాత్మకంగా చూచే వారు పండిట్ నెహ్రూ తప్ప మన దేశంలో మరెవ్వరు లేరు. మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినప్పుడు మనకు భావ స్వాతంత్ర్యం కూడా ఉండాలి అని మహాత్మ గాంధీ గారు చెప్పారు. ఆయనవద్ద ఉండేటప్పుడు మనను భావ స్వాతంత్ర్యం ఉండడం చాలా కష్టం జవహర్లాల్ నెహ్రూ గారు ఆమోస్త రుగా కాదు, ఎపుడు విమర్శనా ర్హమైన విషయం వచ్చినా ఆయన చివరికాలం వరకు దాని విషయమై విమర్శించేవారు మహాత్మాజీయందు సంపూర్ణాభిమానాలు కొంత మంది వెళ్ళి మహాత్మాజీ, నావారసుడని అంటావు, ఎపుడు చెప్పినా జవహర్లాల్ నెహ్రూ అంటావు, నిన్ను ప్రతినిత్యం విమర్శిస్తూనే ఉంటాడుకదా, ఏమిచిత్రం అంటే మహా త్మాగాంధీ ఏమన్నారో మీకు జ్ఞాపకం ఉంది ఉంటుంది.

Now he says that, but after I am gone he will speak my language

అని ఆయన అన్నారు, ఆయన వ్యాసాలలో వ్రాశారు. After I have gone, he will speak my language అన్నారు 1947వ సంవత్సరం వరకు జవహర్లాల్ నెహ్రూ గారి ఉపన్యాస ధోరణి, ప్రాత ధోరణి వేరు, గాంధీగారు పోయిన తరువాత ఆయన ఆత్మ శక్తి సరిగ్గా జవహర్లాల్ నెహ్రూ గారిలో ఆవహించిం దనే మోస్తరుగానే ఆయన వ్రాతలు చేతలు ఉండేవి అందుచేతనే మహాత్మాగాంధీ వెళ్ళి పోయిన తరువాత మనం ఒక ధైర్యంతో ఉండేవారము. మహాత్మాగాంధీగారు పోయినపుడు ఒక ప్రక్క పటేల్‌ను మరొక ప్రక్క నెహ్రూ మనకు చూపెట్టారు నెహ్రూగారు పోయినపుడు ఎవరూ ఆట్లామనకు లేరు గాని మన అదృష్టంచేత పరమా త్ముని దయచేత లేక మహాత్మజీ బోధవల్లనే అనండి, ఇప్పటివరకు మన దేశం శాంతంగా ఉన్నది, ఇక ముందుకూడా పరమాత్ముడు దయఉంచి మన అందరిలో సద్బుద్ధి పుట్టించి దేశమంతా ఈ విధంగా శాంతంగా ప్రగతి మార్గంగా పోయే మోస్త రుగా వరం ఇస్తాడని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య (సత్తెనపల్లి):— ఆధ్యక్ష, 27 మేన మూడు గంటలకు బస్‌స్టాండ్‌లో నెహ్రూగారు చనిపోయారని చెబితే ఒక సారి ప్రపంచమంతా అంధకారమైనట్లు అయిపోయింది. నెహ్రూ లేకపోతే ప్రపంచమెట్లా ఉంటుందో

మనోభావం ప్రతివారి హృదయంలోను ఆవరించింది, మట్టిలో మాణిక్యాన్ని గాంధిగారు తీస్తే ఆ మాణిక్యాలను మకరందంగా చేసేమాహత్తరమైన ఉన్నతాశయాలను ప్రపంచం లో నెహ్రూ గారు నిలిపారు, సామాన్య జనం కళ్లలో వచ్చిన నీళ్లు నెహ్రూగారిని కదిలిస్తే నెహ్రూగారి ఉన్నతాశయాలు సామాన్యజనాన్ని కార్యాచరణకొరకు కదిలించేవి, అందుకేచెప్పారు ఆయన—జనంవద్దకు నేను వెళ్లాను, జనం నావద్దకు వచ్చారని, భారత దేశానికి గాంధీగారిని నిష్కామయోగిగా చెబితే నెహ్రూగారు కార్యాచరణతో ముందుకు వెళ్లే ఆలోచన చూపారు ఆధునిక రాజకీయాలల్లో సోషలిజంను రాజకీయరంగంలోతెచ్చి చూపారు, ప్రపంచంలో ఒక ఉన్నత దేశంగా భారతదేశం పరిఢవించే స్థితికలిగింది, ఆయన, హిమవత్పర్వతముల కన్న ఉన్నతశిఖరాలలో ఉండి ప్రపంచాన్ని బొమ్మ రిల్ల పగిది చూడబట్టే దేశంలో అనేక అల్లకల్లోలాలు వచ్చినా వాటిని నిలప గలిగాడు. ఆయన స్థిరంగా ఉంచగలిగింది పంచశీల, ప్రపంచంలో ఎన్ని రాజ్యాలున్నా పోయినా పంచశీలసిద్ధాంతం మాత్రం ఆయనకు స్మారకంగా ఉంటుంది, శాశ్వతంగా ఉంటుంది. అది ఒక్కటే ప్రపంచాన్ని నడిపేటట్లు ఉంటుంది. నెహ్రూగారు కోపిష్టి అంటారు, ఆలోచన అనేది కోపంలోనే వస్తుంది, కోపంలేనివాడు మహోన్నత పురుషుడు కాలేడు, వచ్చిన కష్టంఏదో కోపంతో వినుక్కొక పోతే మనిషికి చలనం లేదు; ఆలోచనరాదు, పండిట్ నెహ్రూ ఎంతో ఆవేశంతో మాట్లాడుతారో మరల అంత ఉదారహృదయంతోను మాట్లాడుతారు మరచి పోలేని మూడుప్రధాన మాటలు భారతదేశంలో ఉంచిపోయారు, ప్లానింగు అమలు చేయాలనేది ఒకటి, ప్రజాస్వామికంలో ప్లానింగ్ అమలు చేస్తాను అని పార్లమెంటరీ డెమాక్రిసిని ప్రసిడెన్షియల్ డెమక్రసీని blend చేసి ఇండియాలో ఒక రాజ్యాంగ విధానాన్ని సుస్థిరంగా చేయగలిగాడు, సామాన్యప్రజకు వోటు ఇస్తే ఏమి అవుతుందనే భయంతో ఉన్నపుడు వారికి వోటు ఇవ్వాలి, వారిద్వారా ప్రభుత్వం నడవాలని పూర్తి అయిన ప్రజాస్వామ్యాన్ని ప్రపంచానికి ఆదర్శంగా చూపగలిగాను, ప్రపంచం అల్లకల్లోలంగా ఉన్నప్పుడు ఒక దేశం ఒక దేశం వివాదాలు పడుతున్నప్పుడు, అందులో బలహీనంగా మన దేశం ఉన్నప్పుడు, బలహీనుడు గాని బలవంతుడు గాని ఎప్పుడూ మనస్సు కోల్పోకూడదు. అందువల్ల ప్రపంచశాంతి ఒక్కటే Co—existence అది ఒక్కటే ఉండాలని చెప్పి దాని కోసం నిలబడ్డారు. చివరకు భారతదేశం లో మనం చూడగలిగిన స్థితి కంటె ఆయన ఎక్కువ చూశాడు. బహుశా ప్రపంచంలో ఇంతవర కు పుట్టిన మనుష్య లందరిలో కూడా ఇంత intensive గా ఇంత extensive గా world ను చూసినవారు మరొకరు ఎవరూ లేరేమోనని చెప్పక తప్పదు. అదేవిధము గా ఇంత intensive గా ఆయన ప్రజల కష్టాలను చూశాడు. అంత extensive గా మనుష్యులను అర్థంచేసుకున్నారు, వాటిని చిరస్థాయిగా మహోన్నత పధంలోనుంచి ఉంచగలిగారు. అదేమనందరికి మహోన్నత ఆశయం. నెహ్రూ పోయిన తదుపరి మన

గలమా అనే అభిప్రాయం చాలమందికి లేక పోలేదు, అట్లాఉన్నవారిలో నేను కూడా ఒకడిని, ఒక రోజువరకు ఇంకా తెల్లవారు తుందా, మనం బ్రతుకు తామా, ఏమయి పోతుంది నెహ్రూలేని ప్రపంచం అని ఉన్నతమైన వ్యధ ఆయానే మీద ఆప్యాయత ఇవన్నీ కూడా ఉన్నాయి. ఒకరు చెప్పారు. "ఆయన ఒక జ్వాలగా వెలిగాడు, ఒక నుసిగా రాలిపోతున్నాడు". కాని ఆ నుసి, జ్వాల నుంచి వచ్చిన నుసి ప్రతివాడిలో హృదయ జ్వాలలు బయలుదేరి దేశాన్ని రక్షించుకోవలసిన అవసరము న్నది. అందువల్ల ఆమహానుభావునికి జోహార్లు అర్పించడంతో సరిపోదు. మనమీద చాలా బాధ్యత ఉన్నది. ఇండియాకు స్వాతంత్ర్యము రాగానే Constituent Assembly లో ఒక మాట మాట్లాడారు. "ఈ నాడు అసెంబ్లీలో ఉన్నాం. ఇంతకు ముందు అసెంబ్లీలో బాధ్యతలులేవు, ఈ అసెంబ్లీలో ఉన్న బాధ్యతలను మనం దేశాన్ని పురోగమించుకోవడమే కాకుండా అట్టడుగున ఉన్న ప్రతివాడిని ఉన్నత పథాలకు ఆశయాలతో నిలపగలిగిన స్థితివస్తే అప్పటికి మనం ఆనందం అనుభవిస్తాం" అన్నారు. ప్రపంచంలో వచ్చిన వివాదాలు అన్నిటికి కూడా భారత దేశంలో వచ్చిన రాజకీయ చర్చలకు అన్నిటికి కూడా ముఖాముఖిగాడాలకు పార్టీవిభేదాలకు అన్నిటికి ప్రతి సెక్షను నుంచి ఆయన అసంతృప్తి పొందారు. కాని మొత్తం కలిసి లెక్క వేస్తే అసంతృప్తుల మధ్య చెక్కుచెదరని మహా స్తంభంగా మేరువు మాదిరిగా నిలువ గలిగాడని అగపడుతోంది. అదే భారత దేశం ఈ నాటివరకు కూడా నిలబడింది. ఒకటి రెండు సందర్భాలలో నెహ్రూ గారితో కలిసినప్పుడు ఒక్కొక్క సారి ఆవిపిస్తుంది. అది చాలా విషమఘట్టము, సమయము 1954 సంవత్సరంలో కాశ్మీరు ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా గారిని అరెస్టు చేశారు. పాకిస్తానులో వెంటనే తీవ్రమైన ఆలోచనలు ప్రారంభమైనవి. మేము ఆంధ్రరాష్ట్రం విషయంలో deputation వెళ్లాము. ఒంటి గంటన్నర, సరిగా ఆకలి బాగా ఆవుతున్న సమయం, అట్లాంటి సమయములో వాకు ఇంటర్వ్యూ వచ్చింది. నేను వెళ్ళింది చాలా చిన్న సమస్య, ఇప్పుడు ఆలోచించుకుంటే మనస్సుకు కష్టంవేసిన సమస్య. ఆంధ్రరాష్ట్రానికి హెడ్ క్వార్టర్సు ఎక్కడ ఉంటే బాగా ఉంటుంది అనే దాని మీద వెళ్ళాం. ఈ మూడు సమస్యలమ గురించి ఆలోచిస్తే నాది చాల చిన్నదిగా కనిపిస్తుంది, నెహ్రూ గారి ముందు మాట్లాడాలి నాకు 5 నిముషాలు సైము ఇస్తాం అన్నారు. అయిదు నిముషాలలో చేపిచెప్పగలమా అంత పెద్దమనిషి ముందు ఇంత చిన్న సమస్యలోని కీలకమైన కిటుకు సమస్యల మీద ఏమి మాట్లాడుతాం అనిపించింది. నేను ఆరోజు మాట్లాడింది 25 నిముషాలు. ఒక్కొక్కసారి నేను కోపపడితే అయన తగ్గేవారు, అయన కోపపడినప్పుడు నేను తగ్గే వాడను. నేను ఏమ్లా నేపట్టుతో వాకు అర్థంకాలేదు. అయన ఉదారత్వంతో

పూర్తిగా ఆగపడింది. ఎదుటివాడి అభిప్రాయం ఎట్లాఅయితే ప్రస్ఫుటంగా ఉందని గట్టిగా చెప్పినప్పుడు కోపంవస్తుంది అదంతా వినడం మంచిదని నా అభిప్రాయం ఆయన ఒక మాట అన్నారు. "You Andhras believe in astrology more than anything" మేము అప్పుడు చెప్పాము astrology లో నమ్మకంలేదు facts మీద నమ్మకం ఉందని చెప్పాము. వారికి మూఢ నమ్మకాలంటే ఎంత కోపం అంటే చెప్పతరం కానంత కోపం. కాని ప్రజలమీద ఎంత విశ్వాసం అంటే గంగా ప్రవాహం ప్రవహిస్తు ఉంటే ఎంత ఉత్తుంగ తరంగాలుగా బయలుదేరుతుందో అంతకంటే మహోన్నత శిఖరాలను అందుకోగలిగారు. ఆ మహానుభావుడు భారత దేశంలో సోషలిజము ప్రాతిపదికచేశాడు. ప్రపంచానికి పంచశీల యిచ్చారు. స్వాతంత్ర్యాన్ని నిర్మించు కొనడానికి ప్లానింగు యిచ్చారు. వీటన్నింటికంటే ఉన్నత మైన character build up చేశారు. దాని మీద build up చేసుకోమని చెప్పారు. మన కర్తవ్యం ఏమిటి? భారత దేశం ప్రపంచంలో జనాభాలో చైనా తరువాత అంత పెద్దది. ప్రజాస్వామికంలో ఏదేశంలో లేనంత ప్రజాస్వామికాన్ని మనం నడుపు కొంటున్నాం. అందరి కంటే ఎక్కువ దారిద్ర్యం అనుభవిస్తున్న దేశం మనదే, అన్ని దేశాలలో సహజ సంపదలు కలిగిన దేశం మనదే. మానవ సంపద, సహజ సంపద, moral సంపద, ప్రజాస్వామిక సంపద, వీటిని అన్నిటిని సమన్వయ పరచుకొని ఉదార హృదయంతో ప్రారంభించిన ప్రజాస్వామికానికి అవతల వాడి మనోభావం ఎరిగి ప్రవర్తించడం వారిని గౌరవించడం కూడా ప్రధాన భాగం అనేటటు వంటిది అనేక సమయాలలో పార్లమెంటులో చూపించిన నెహ్రూ గారి ఆదర్శాన్ని మనం జ్ఞాపకం ఉంచుకోవాలంటే ప్రజాస్వామికంలో విశ్వాసంతో అట్ట అడుగున ప్రజల కష్టాలను జ్ఞాపకం ఉంచుకొని వాటిని ఉన్నతస్థితికి ఎప్పుడు తీసుకుని వెళ్లడం అనేది జ్ఞాపకం ఉంచుకుంటే చాలు. నెహ్రూ గారు జ్వాలలోచితిఅయిపోయారు. ఆచితిలో నుంచి బయలు దేరవలసిన అవసరముంది. అయితే వారి కుటుంబానికి మనుమలకు నాయొక్క సానుభూతి తెలియ పరుస్తూ వారికి జోహార్లర్పిస్తూ సోషలిజాన్ని సుస్థిరంగా ప్లానింగుతో ప్రజాస్వామికం నడుపుదామని దృఢ ప్రతిజ్ఞ తీసుకుందామని కోరుతూ నమోవాకములు అర్పిస్తున్నాను.

శ్రీ ఎన్. వి. పి. పట్టాభిరామారావు(పామర్రు) :— అధ్యక్ష, ఈ శతాబ్దాన్ని గాంధీ నెహ్రూ శకం అంటే యింతవరకు జరిగిన కాలం సరిగావుంటదేమోనని నాఊహ. గాంధీమహత్ముడు ఎన్ని అయితే ఎంచారో ఏ అభిప్రాయాలను ఆయన వెలిబుచ్చారో అక్షరాలా ఆవన్ని జవహర్‌లాల్ నెహ్రూ తీర్చి దిద్ది, ఎంతో ఇనుమడింపచేసి భారతదేశానికి గౌరవ ప్రతిష్ఠలను పెంపొందించ చేశారు. ఈయన సామాన్య పరిపాలకుడేకాదు, రచయిత, సుప్రసిద్ధ రచయిత; విశ్వనాధంగారు చెప్పినట్టు కవి, పండితుడు, శాస్త్రవేత్త,

అంతేకాదు. ఈయన సర్వజ్ఞుడు అంచే సరిగాఉంటుంది, ఆయనకు తెలియని విషయం లేదు. ఆయనమనకు పరిపాలకుడుగా ఇంతకాలం (17 సంవత్సరాలు) చేశారంచే అది చరిత్రలో ఇతర దేశాలలో ప్రజాదరణపొంది ప్రజాపరిపాలనలో వచ్చినటువంటి పాలకులలో పాలనాదక్షులలో అగ్రగణ్యులు అటువంటిపాలకుడు మరొక దేశంలో లేరేమొ ఈయన అజాతశత్రుడు, అంచే యుధిష్ఠురుని గురించి భారతంలో చదివాం కాని ఇవ్వాళ ఈయనను చూశాము, రామాయణంలో రామరాజ్యం అనివిన్నాం. కాని ఈ17 సంవత్సరాలు ఆయన చేసిన పరిపాలనను దానితోసరితూచడానికి వీలవుతుందేమొనని నా అభిప్రాయము. ఒక మాటలో చెప్పాలంచే మానవాకృతిలో జన్మించి పాలనచేసినదై వాంశసంభూతుడు నెహ్రూజీ, అవతారమూ ర్తే ఈయన, లేకపోతె ఆయన పోయిన నాడు మనదేశంలో అశేష ప్రజానీకమే కాక ప్రపంచంలో విభిన్నరాజ్యాలలో ఉండే అందరు ప్రజలు ఒక్కుమ్మడిగా ఈవిధంగా హృదయ విలాపం చేస్తున్నారంచే, కన్నీరు కారుస్తున్నారంచే దానికి చరిత్రలో Parallel లేదని నా అభిప్రాయము. ఈయన శాంతి దూతగా, శాంతిప్రదాతగా ఉత్తమొత్తమ మానవుడుగా ప్రపంచంలో ఈ నాడు పేరు పొందారంచే మనం ఎంతయినా గర్వించ తగిన విషయము. భారతదేశానికి గౌరవ ప్రతిష్టలు ఈ century లో ఎంతో హెచ్చుగా వీరు ఒక్కరే తేగలిగారు తెచ్చారు. తెచ్చి చూపించారు. మనకు అంచే భారత ప్రజానీకానికి భారత భాగవతాలు ఎంత పవిత్ర గాధలో పవిత్ర గ్రంథాలో మహాత్మగాంధీ, నెహ్రూపండితుల జీవితచరిత్రలు అంత ముఖ్యమైన పత్రాలుగా ముందుకాలానికి కనిపిస్తాయని నాఊహ, అధ్యక్ష, మీకు గుర్తుకు తెస్తున్నాము. దాదాపునాలుగు సంవత్సరాల పూర్వం "పరిపాలనా భారం హెచ్చుగా ఉంది, నేను కొంత కాలం రాజకీయాలలోంచి విరమింపుకోదలచుకున్నాను" అనేమాట ఆయన ఆనే టప్పటికి, ఆయన నోటినుంచి ఆప్రస్తావన వచ్చే సరికి భారతదేశంలో అన్ని పక్షాలు, అన్ని పార్టీలకు చెందిన ప్రజానీకం తహతహలాడి పోయారు. ఆనాడు భూకంపం ప్రళయం వచ్చిందా అనిపించింది భారతదేశానికి, మన దేశంలో ఆ అభిప్రాయంకల్గడం సహజమే ఆయన మన నాయకుడు కనుక ప్రపంచంలో అన్ని దేశాలు అదేఅభిప్రాయంలో, ఉండి ఆయనను కొరారు. ఇంకా కొంత కాలం రాజ్యపాలన చేసి ప్రపంచలో శాంతివి నెలకొల్పే బాధ్యత వహించాల్సిందిగా ఆయనను కోరిన సంగతి మనం ఇంకా మరిచిపోలేదు. ఈనాడు ఆయన మనకు ఇక లేడు. ఆయన లేని లోటును తీర్చ లేము అది తీర్చగలిగినది కాదు. అది సాధ్యమయ్యేవిష యం కాదు. ఆయన వేసిన బాటలో చూపిన కాంతిలో, అక్షరాల ఆయన ఆశయాలను, ఆదర్శాలను ఆచరణలో పెట్టడమేమన కర్తవ్యము, పరమ ధర్మమని విన్నమ్రతనయి మనవి చేస్తున్నాము భారతీయులుగా, అందుకు ఆయన పనికాలికులుగా మనమంతా అవని చేసిన నాడే ఆయన ఆత్మకు శాంతి

వుంటుంది. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలుగ చేయుగాక అని కోరుచూ ఈ తీర్మానాన్ని నిండు హృదయముతో, బలపరుస్తున్నానని మనవి చేస్తున్నాను.

Srimati Roda Mistry : Mr. Deputy Speaker, Sir, on this solemn occassion when hon. Members have met to pass the condolence resolution, we can only express our feelings of sorrow at this irreparable loss caused by the death of our beloved Prime Minister and Leader. It is a loss that cannot be described in words even by all for million years. We the women of India can only join other mourners in prayer that "may his soul rest in eternal Peace". Thank you, Sir.

శ్రీ యమ్. రామగోపాలరెడ్డి (మైదారం):— అధ్యక్ష, గాంధీ, కెన్నడీ ఘోర హత్యల తరువాత ప్రపంచం ఏవిధముగా దద్దరిల్లినదో అదేవిధముగా నెహ్రూ నిర్యాణ ము తరువాత కూడ ప్రపంచమంతా దద్దరిల్లినది. దానికి కారణము ప్రపంచ ప్రజలం దరికి నెహ్రూతో ఒక విధమైన ఆత్మీయత సన్నిహితత్వము ఏర్పడింది.

(*Mr. Speaker in the Chair*)

నెహ్రూ భావాలు, వుద్దేశాలు, ఆదర్శాలు సర్వమాన వాళికి ఏకరీతిగా వర్తిస్తాయి నెహ్రూ సిద్ధాంతాలు సర్వ జగత్తుకు ఆకర్షనీయముగా వుండేవి. ప్రపంచ రాజ్యాల నుంచి సంతాపసందేశాలు రావడమే గాక ఆరాజ్యాల ఆధినేతలు నెహ్రూదహన సంస్కారానికి హాజరయినారు నెహ్రూలేని లోటును భర్తీ చేయడము మహా కష్టము. వారిని భారత ప్రజలు ఏ విధముగా ప్రేమించారో, అదేవిధముగా నెహ్రూ కూడా భారత ప్రజలను ప్రేమించారు. ఎవరు ఎక్కువగా ప్రేమించారు అనేది చెప్పడం కష్టము. పరస్పరముగా ఒక విధమైన మైత్రి ఏర్పడినది. నెహ్రూ ఆజ్ఞ సుగ్రీవ ఆజ్ఞ వేద వాక్యము, తిరుగలేని ఆజ్ఞ మంత్రులు గావి, ప్రభుత్వ ఆధినేతలు గాని నెహ్రూ చెప్పిన మాటను తు. చ అనుస రించడము తప్ప–వేరే విధమైన విచారణ ఇంత కాలము చేయకుండా పనులు జరిగినవి భారత దేశములో ఏ ప్రశాంతత ఏర్పడినదో అది నిర్విఘ్నముగా వుండాలంటే వారు చూపిన మార్గాన నడవాలి. "ఆరామ్ హారామ్ హై" అని ఆయన అన్నారు ఈ క్లిష్ట సమయములో విశ్రాంతి తీసుకోవాలని ఎవరైనా కోరితే అది హారామ్ అవుతుంది అని ఆయన సూచించారు. అటువంటి ఉత్తేజపూరిత మైన మాటలు చెప్పే మహానీయులు లేరు అందు వల్ల ఒకే మాటపైనా అందరూ నడుచుకొంటూ, వారు ఏలక్ష్యాలను కోరారో

వాటిని సాధిస్తే భారత ప్రజలకు సుఖ సౌఖ్యాలు లభ్యమవుతాయని మనవి చేస్తూ, ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ విరమిస్తున్నాను.

శ్రీ . పి. తిమ్మారెడ్డి (వాయల్‌పాడు.) :— అధ్యక్ష, పూజ్యులు పండిట్‌జీ గురించి పెద్దలు, అనుభవజ్ఞులు చాల విషయాలు మనవి చేశారు, దేశానికి స్వరాజ్యము సంపాదించిన కాంగ్రెసులో ఒక సామాన్య కార్యకర్తగా పనిచేస్తు పండిట్‌జీ గురించి చదివినపుడు విన్నపుడు, తెలుసుకున్నపుడు పండిట్‌జీ గాంధీజీకి వ్రాసిన జాబులు నన్ను ఆకర్షించినవి. మహాత్మునికి వ్రాసిన జాబులలోనే పండిట్‌జీ తను నమ్మిన విషయాలను గురించి ఘాటుగా వ్రాసే వారు. అక్కడ నాకు కొంచెము ఆకు దొరికినది, నమ్మిన విషయాలను పెద్దలకు చెప్పడములో నేమి, వ్రాయడములోనేమి ఎందుకు వెనుకాడాలని 1959 అను కొంటాను ఆపరిస్థితులలో కాంగ్రెసులో వుండేదానికంటే ఇంటికి పోయి వేరే పని చూసుకొంటే బాగుంటుందని అనుకొన్నాము అప్పుడు నేను, ఇంకొక 10మంది స్నేహితులు పండిట్‌జీ దగ్గరకు పోవడము తటస్థించినది రాత్రి 11 1/2 గంటలకు Interview దొరికినది. ఆయన దగ్గరకు వెళ్లినప్పుడు నిలబడు కోవాలా, కూర్చోవాలా అనే సమస్యవచ్చినది. 11 1/2 గంటలకు ఆయన వున్న room లోకి పోయి నేలపైన కూర్చోందామని అనుకొని కూర్చోబోయాము. కుర్చీలపైన కూర్చోండి అని ఒక్క ఊపు ఊపారు. ఆయన దగ్గర కుర్చీలలో కూర్చోగలమా అని పించినది. సరే కూర్చున్నాము. ఏమి మాట్లాడాలి అనేది పెద్ద సమస్య అయినది. ఏమేమో మాట్లాడాలని అంతకుముందు అనుకొన్నాము. ఆయనే మాట్లాడడము ప్రారంభించారు. 5 నిమిషాలైన మాట్లాడగలమో లేమో అనుకొన్న మాకు 40, 45 నిమిషాలు మాట్లాడడానికి అవకాశము కలిగినది. "మేము కాంగ్రెసునుంచి పోతాము. మాత్రతుకు మేము చూసుకొంటాము" అని అంటే ఆయన ఒక మాట అన్నారు" మేము seniors గా వున్నవారము . We are in the evening of our lives. Who is to carry on the responsibilities? You shall not retire. You shall not get back అన్నారు. మాకు మరొకమారు వుత్సాహము వచ్చింది. కాలము గడిచింది. హైదరాబాదులోనే ఈమధ్యకాలములో పండిట్ జీవి దర్శనము చేసుకోవడం తటస్థించినది. నాముఖాన్నిచూసి ఎప్పుడు చూసిన వారి ముఖములోనికళ ఉందనిపించి ఎక్కడ అని ఒక ప్రశ్నార్థకము గా వుండేది. ఇది నా స్నేహితులు నాకు చేసిన సహాయము. నేను మాట్లాడిన విషయాలు పత్రికలలో పడేటట్లు నా వుండె నాపైన అభిమానము వున్న స్నేహితులు అవి cut చేసి ఆ cuttings పండిట్‌జీకి పంపేవారు. ప్రత్యేకముగా నా పేరు పండిట్‌జీకి చాలదగ్గరగా తెలిసినది. 1959 లో కేరళరాష్ట్రములో కమ్యూనిస్టు ప్రభుత్వమున్నపుడు ముఖ్యమంత్రిగాను ఆర్జి పుడ్

మినిష్టరుగాను వున్నారు. ఈ food కి సంబంధించిన సమస్య వచ్చినది. సంబూద్రి సాద్, జార్ఖి సెంట్రల్ మినిష్టరు జైన్, సెక్రటరి ఘోష్, నేను 6 మంది డిల్లీలో పండిట్ జీని కలుసుకొనడము తటస్థించినది. కేరళలోవారికి సమయానికి తిండిగింజలు సరఫరాచేయకుండా ఇబ్బందిపెడుతున్నారేమో అనేసమస్య వచ్చినది. సంబూద్రిపాద్ గారు మాట్లాడినారు. ఆయనకు కొద్దిగా Stammering. Stammering వున్నవారు మాట్లాడితే ఒక పెద్ద expectations వున్నట్లు వుంటుంది. ఆయన మాట్లాడినదానికి పండిట్ జీ కోపపడ్డారు Bomb explode అవుతుందా అన్నట్లుగావుంది. ఇక నా వంతువచ్చింది. నేను నాసమస్యను 2 నిమిషాలలో పూర్తిచేసుకోగలిగాను. పండిట్ జీకి రైతులగురించి, వారిసమస్యలను గురించి చెప్పుకొనే ఈ అవకాశము ఎప్పుడు దొరుకుతుందా అనే ఆలోచన నాకు ఎన్నో ఏళ్లనుంచివుంది. ఆ అవకాశము అప్పటికిదొరికినది. అసలు కాన్ఫరెన్సు పదిహేను నిమిషాలలో అయిపోయింది. ఆ తరువాత గంటా గంటన్నర సేపు రైతుల గురించి, ఆంధ్రదేశంలోని రైతుల సాధకబాధకాల గురించి వారితో మాట్లాడుతున్నప్పుడు వారికి కనపడని విషయాలను నేను చూపించానని నాకు అనిపించింది. ఆయనతో మాట్లాడుతున్నప్పుడు ఆయనకు రైతులపై గల ఆప్యాయత, ప్రేమ ఆయన ముఖ కవళికలో కన్పించింది. ఆ పిదప కాంగ్రెసుకు సంబంధించి, అఖిలభారత ప్రభుత్వానికి సంబంధించి, రాష్ట్రాలకు సంబంధించి కొన్ని చట్టాలను చేయటం జరిగింది. ఆ చట్టాలపై ప్రజలు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. అప్పుడు నేను మంత్రిగా వున్నా, సంస్థ ఆంక్షలు కొన్నివున్నా, అధికారంలో వున్నప్పుడు నిర్వర్తించవలసిన భాధ్యతలను కొంత మించి నేను కొన్ని మాటలు చెప్పటం జరిగింది. దానిపై నేను చెప్పిన మాటలను కొందరు స్నేహితులు పండిట్జీకి పంపటం జరిగింది. దానిపై అప్పుడు నాయకుడుగా వున్న సంజీవరెడ్డి గార్కి పండిట్జీ ఒక ఉత్తరం వ్రాశారు. దానిలోని ఒక్కొక్క అక్షరం ఒక్కొక్క అగ్నిగోళం మాదిరిగా వున్నాయి. సంజీవరెడ్డి గారు ఆది చూసి సీరియస్ అయి నన్ను పిలచి అడిగారు. తిమ్మారెడ్డి మంత్రిగా వుంటాడా లేదా అన్న సందేహం వారికి వచ్చింది. నన్ను పంపండి, నేను పండిట్జీతో వ్యయంగా మాట్లాడుతాను అని నేను చెప్పాను. ఏమి మాట్లాడుతావు అని సంజీవరెడ్డిగారు నన్ను అడిగారు, రైతుల గురించి వారికి చెబుతానని అన్నాను. నీవు వెడితే రచ్చచేస్తావు కనుక నీవు చెప్పదలచు కొన్నది వ్రాసి ఇయ్యి. పంపుదాం అని అన్నారు. నేను వ్రాసి ఇచ్చాను, సంజీవరెడ్డిగారు కూడా ఒక ఉత్తరం వ్రాశారు. మాది ఆంధ్రప్రదేశ్, మాది వ్యవసాయక రాష్ట్రం, మా రాష్ట్రంలో రైతుల స్థానం పెద్దది, మా రాష్ట్రంలో రైతుల అభిమానం నిలబెట్టు కోవాలంటే, వారి ద్వారా అభివృద్ధి కార్య క్రమాలు జరగాలంటే, తిండి కొరత తీరాలంటే తిమ్మారెడ్డి అనుసరించిన విధానమే క్రమమయినదని అనుకొంటున్నాను, అని సంజీవరెడ్డి గారు

వ్రాశారు. మూడు రోజులలో సమాధానం వచ్చింది. దానిని సంజీవరెడ్డిగారికి చూపుతూ 'అయ్యా, నన్నుగురించి మీరు వారికి వ్రాసిన జాబు, మీరు వారికి వ్రాసిన తరువాత వారు మీకు వ్రాసిన జాబు, ఈ రెండు జాబులు భారతదేశంలోని రైతాంగం పట్ల పండిట్జీ దృష్టి ఏమిటి? వారి పంధా ఏమిటి అన్నవి తెలుస్తవి, మహాత్మాగాంధీ గారి గురించి వ్రాయగల్గినవారు వ్రాస్తున్నారు. మహాత్మాజీ—రైతులు. మహాత్మాజీ—కూలీలు. మహాత్మాజీ—మేధావులు అని వారు వ్రాస్తుంటే రాబోయే కాలంలో పండిట్జీని గురించి పండిట్జీ—పిల్లలు, పండిట్జీ—పెద్దలు అని వ్రాసినా పండిట్జీ—రైతులు గురించి వ్రాయాలంటే ఈ రెండు జాబులు చాలు. అని వారితో చెప్పాను. పండిట్జీ తమ లేఖలో ఎంతో బాధను వ్యక్తం చేశారు, ఇక్కడ నాకు వున్న సలహాదారులు చెప్పిన దాని వల్ల నేను ఆవిధంగా వ్రాశాను. రైతులంటే నాకెంతో ప్రేమ, అభిమానము వుంది, రైతు పట్లచిన్నచూపు చూస్తున్నానని మీరు అనుకోవద్దు, నేను మీతో, మీ ఎగ్రికల్చర్ మినిస్టర్తో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను, అని ఆయన వ్రాశారు. నేను సామాన్య కార్యకర్తను, నాకు దొరికిన అవకాశాలు చిన్నవి, వారితో కలసి పని చేసిన మహా నాయకులు వున్నారు. వారి అభిమానానికి పాత్రులై సమస్యలలో వారితో పాటు భాగం పంచుకొని వారికి సలహా ఇచ్చిన మేధావులు చాలామంది వున్నారు. వారితోపాటు కలసి 40, 50 సంవత్సరాలపాటు పని చేసిన వారు చాలామంది వున్నారు. మన రాష్ట్రానికి సంబంధించిన వారు కొందరు వున్నారు. కొందరు చనిపోయారు. విశ్వనాధంగారి వంటివారు చాలామంది ఇంకా వున్నారు. పండిట్జీ జీవితమే భారత దేశ జీవితము గడచిన నలభయి సంవత్సరాలలో వారు వ్రాసిన వ్రాతలు, వారు చెప్పిన మాటలు, వారు నడపిన చర్యలు ఈ నాటి పిల్లలు, పెద్దలు కూడ మననం చేసుకొని ఆవిధంగా నడచుకొంటూ వారు కోరిన కోర్కెలను తీర్చటానికి పూనుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి (పాలకొల్లు) :— అధ్యక్ష, పండిట్ జవహర్లాల్ మరణం పట్ల సంతాపం ప్రకటించే ఈ తీర్మానాన్ని బలపరస్తూ రెండు మాటలు చెప్పదలచు కొన్నాను. ఆ కాలంలో మనకు స్వరాజ్యం కావాలని మహాత్మాగాంధి గారు ఉద్యమాన్ని ప్రారంభించి ఇటువంటి వారిని చేరదీశారు. అయితే నెహ్రూగారి హిస్టరి చదివితే చిన్నప్పటి నుండి ఆయన సోషలిస్ట్ అని తెలుస్తుంది. అనేకపార్లు కాంగ్రెస్ కమిటి మీటింగులలో నెహ్రూగారికి, గాంధిగారికి అభిప్రాయ భేధం వచ్చిన ప్పుడు నెహ్రూగారు తమ అభిప్రాయాన్ని విక్కచ్చిగా చెప్పేవారు. గాంధిగారు ఈయన చెప్పినది ఒప్పుకొని ఆమోదించేవారు. అయితే గాంధిగారు ఎవరిపట్లా మనకు కక్ష భావం లేకుండా స్వరాజ్యం తెచ్చిపెట్టిన మహాత్ముడు అయ్యారు. నెహ్రూగారు గొప్ప

యుగ పురుషుడు. ఈయన సామ్యవాద సిద్ధాంతాన్ని డెమోక్రసిలో మేళవించి ప్రపంచంలో ఎక్కడా లేని పరిస్థితిని మన దేశంలో తీసుకువచ్చారు. కేవలం నామకః ప్రవేశపెట్టలేదు. పదిహేను సంవత్సరాలు దీనికి అధిపతిగా వుండి, మన దేశానికి ప్రధానమంత్రిగావుండి నడిపించారు. ఎన్నో విధాల త్యాగం చేసిన మహాపురుషుడు. ఆయన నమ్మిన దానిని ప్రజాభిప్రాయంగా వారికి చెప్పి ఒప్పించేవారు. ఆయన వెళ్ళిపోయినా దేశానికి ఎంతో మేలు చేసి వెళ్ళారు. చాలాకాలంగా ప్రపంచంలో రెండు గ్రూపులు వున్నాయి. ఏదోదానిలో కలవకపోతే మనలను కబళిస్తారేమోనన్న భయం లేకుండా రెండు గ్రూపులవారికి తన "శాంతి" అభిప్రాయాన్ని వెదజిల్లారు. ఆయన మన దేశానికే గాక ప్రపంచానికే గొప్ప వ్యక్తి, మహాత్మాగాంధి కంటె గొప్ప వ్యక్తి, తన అభిప్రాయాలను కార్యరూపంలో చూపించాడు. దేశం దేశం మధ్య వుండే అభిప్రాయ బేధాలను నివారించటానికి ఎంతగానో ప్రయత్నాలు చేశారు. అందువల్ల ఆయన పోవటం మనకేకాక యావత్ ప్రపంచానికి కూడా విచారకరమైన విషయం. ఎప్పటికైనా వెళ్లేవారే ప్రతివారు కూడ. అయితే ఆయనయొక్క అభిప్రాయాన్ని మనం అమలులోపెట్టి పూర్తిగా సాధించవలసినటువంటి బాధ్యత ఉన్నది. ఆయన సామ్యవాద సిద్ధాంతాన్ని ఎప్పుడైతే కావాలని చెప్పి ప్రవేశపెట్టాడో ఈ 17 సంవత్సరాలుకూడ మెల్లగా నడిచినదేకాని చురుకుగా నడవడంలేదు. దానిని తూ.చ. తప్పకుండా ఆయన సిద్ధాంతాలను మనం అమలుపరచి, దేశంలో త్వరగా ఎప్పుడైతే అమలుపరస్తామో అప్పుడే ఆయనయొక్క, ఆత్మకు శాంతికలుగుతుందని నా నమ్మకము. అందువల్ల ఆయన ఆత్మకు శాంతి కలగాలి, వారి కుటుంబమునకు శాంతి కలగాలని కోరుతున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలంటే ఆధ్యేయాన్ని మనం పూర్తిగా అమలుపరచి త్వరగా ముందుకు తీసుకొని వెళ్లి అందులో ముఖ్యంగా మన దేశంలో ఉన్నటువంటి మధ్య తరగతి ప్రజలు చిక్కులను త్వరగా నివారణచేసి దానికి అమలుపరచాలని ఆవిధముగా ఆయనయొక్క ఆత్మకు శాంతి కలగాలని చెప్పి కోరుతు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) :— అధ్యక్ష, ఈ రోజున పండిట్ జవహర్లాల్ నెహ్రూగారి మరణానికి మన సానుభూతిని వెలిబుచ్చుతూ ఇక్కడ సమావేశమౌతున్నాము. నెహ్రూ గారి జీవిత విశేషాలను గురించి చాలమంది ఇక్కడ ఉపన్యసించారు. దానితోబాటు వారు ఏవిధముగా భారతదేశ రాజకీయాలను తీర్చిదిద్దడానికి కృషిచేసినదికూడ మనము తెలియజేశారు. దాదాపు 50 సంవత్సరాలపాటు భారతదేశ రాజకీయాలను భారత ప్రజలయొక్క జీవితమును తీర్చిదిద్దేటందుకు వారు ఎంతో కృషి చేసినటువంటి విషయం మనకందరకు కూడ తెలిసినదే. భారతదేశంలో ఒక ప్రఖ్యాత వ్యక్తిగా, ఒక గొప్ప నాయకుడుగా మాత్రమేకాక ప్రపంచానికంతకు

కూడ గణనీయమైనటువంటి రాజకీయవాదిగా గొప్ప స్టేట్స్‌మన్‌గా గుర్తింపబడుతూ వచ్చారు. వారు రాజకీయాలలో ప్రవేశించినప్పటినుండి స్వాతంత్ర్య ఉద్యమాలలో కూడ కాంగ్రెస్ విధానాలను తీర్చిదిద్దటంలో కాంగ్రెస్ విధానాలకు అంతర్జాతీయ దృక్పథం నెలకొల్పడంలో వారు ఎంతో కృషి చేస్తూ వచ్చారు. వారు ఆనాడు కాంగ్రెస్ అవలంబించినటువంటి ఓతవాద రాజకీయాలనుంచి అతివాద దృక్పథానికి తీసుకొని రావడానికి ఎంతో తీవ్రంగా కాంగ్రెస్‌లో పోరాడి కాంగ్రెస్ యొక్క పధాలను అతివాద దృక్పథంలోకి తీసుకొని రావడానికి ఎంతో కృషి చేస్తూవచ్చారు. స్వాతంత్ర్యం సంపాదించడంలోను వారు అమోఘమైన సేవచేసి దాదాపు 17 సంవత్సరాలు జైలులో గడిపారు. ఈ 17 సంవత్సరాలు జైలులో ఏమి దుర్వినియోగం చేయకుండా అనేకమందికి ఆదర్శముగా ఉండేందుకుగాను, అనేకమందికి పార్య గ్రంధములుగా ఉండేందుకుకూడ అవసరమైనటువంటి పుస్తకాలు కూడ వ్రాశారు, ముఖ్యముగా వారు వ్రాసినటువంటి గ్లింప్‌సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ, వారి ఆటోబయాగ్రఫీ, డిస్కవరీ ఆఫ్ ఇండియా ఇవి శాశ్వతంగా ప్రపంచ వాఙ్మయంలోనే నిలిచిపోతాయనే దానిలో ఎవరికి ఏవిధమైనటువంటి అనుమానం ఉండదు. వారు కాంగ్రెస్‌లో ఉండి కాంగ్రెస్‌ను అతివాద దృక్పధం వైపుకు మరిలించేందుకు వారు చేసినటువంటి ఉపన్యాసాలు యువకులను ఎంతో ఉత్సాహపరుస్తూ ఉండేవి. సోషలిజమ్ అంటే చాలమందిలో వ్యతిరేకత వుండీ రోజులతో సోషలిజమ్‌ను గురించి ప్రచారం చేయడానికి ప్రచారంలో పెట్టడానికి వారు ఇచ్చిన ఉపన్యాసములు ఎంతో దోహదము చేస్తూ ఉండేవి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1947 ఆగస్టు 15వ తారీఖున రెడ్ ఫోర్టుమీద జాతీయజండా ఎగుర వేశారు. అప్పటినుంచి కూడ ప్రభుత్వ అధినేతగా కాంగ్రెస్ విధానాలను ప్రభుత్వ విధానాలను తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేస్తూ వచ్చారు. ఈ రోజున అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడ, మన కేంద్ర ప్రభుత్వం కూడ నెహ్రూగారు అవలంబించిన విధానాలను తాము అమలు జరుపుతామని శపధము తీసుకొని ఆరకంగా కృషి చేస్తామని చెబుతూకూడ ఉన్నాయి. ఈవారు ప్రధానంగా నెహ్రూగారి జీవిత విశేషాలను ఆలోచించినప్పుడు, నెహ్రూగారి విధానాలను మనం దృష్టిలో పెట్టుకుంటున్నప్పుడు అంతర్జాతీయంగా వారు తీసుకున్న వైఖరిలోను చాల ప్రధానమైన పాత్ర వహిస్తున్న విషయం మనకు స్పష్టంగా బోధపడుతూ వుంటుంది. ఇప్పుడు ప్రపంచంలో మిలిటరీ బ్లాక్సు, సామ్రాజ్యవాదులచేత నిర్మింపబడినటువంటి మిలిటరీ బ్లాక్సు, సీటో, వాటో, ఇవి ఉన్నప్పటికి కూడ వాటిలో వేటిలోను కూడ చేరకుండా తనయొక్క నాన్ఎలైన్ మెంటు పాలసీని యధాతధంగా కొనసాగిస్తూ వచ్చారు. మనపై చైనా దండయాత్ర జరిపినప్పుడు దేశం అతి క్లిష్టమైనటువంటి పరిస్థితిలో ఉన్నప్పుడు కూడ నాన్ ఎలైన్ మెంటు విధానాన్ని వదలిపెట్టకుండా తనయొక్క దృఢ దేశం యొక్క విదేశాంగ

విధానాన్ని స్వతంత్రంగా ఉండేటటువంటి విధానాన్ని సామ్రాజ్య వాదులయొక్క చేతులలో కీలుబొమ్మగా లేకుండా స్వతంత్రంగా ఉండేటటువంటి పద్ధతిలో నడుపుతూ కూడ వచ్చారు. అంతేకాకుండా, ప్రపంచంలో శాంతి స్థాపించడానికి శాంతి కోసమని అన్ని విధాలా ఎల్లప్పుడు కూడ కృషి చేస్తూ వచ్చారు. ఇటీవల ఆటంబాంబ్ టెస్ట్ బాన్ ట్రీటీ మీద సంతకాలు పెట్టవలసి వచ్చినప్పుడు ప్రప్రథమంగా మన భారత దేశం చొరవ తీసుకొని దాని మీద సంతకం చేయడం జరిగింది. ఈ విధంగా, ఈ రకంగా ఈ రోజున ప్రపంచంలో ఉన్నటువంటి శాంతి కాముక దేశాలలో భారత దేశం అగ్ర స్థానాన్ని వహించడానికి ప్రధానంగా కారకులైనటువంటి వారు నెహ్రూ గారు. వారు అవలంబించినటువంటి విధానాలే దానికి కారణమన్న విషయం మనకు స్పష్టంగా బోధపడుతుంది. శాంతి కోసమని ఈ రోజున అన్ని దేశాలతో, ఏ దేశంతో అయినా, సంధి చేసుకొని శాంతి విధానాలను అమలు జరపాలనే సూత్రప్రకారం వారు నడుస్తూ వచ్చారు. అందువల్లనే ఈ రోజున మన భారత దేశంయొక్క విధానాలు, విదేశాంగ విధానం మిగిలిన అన్ని దేశాలకు కూడాను శాంతి స్నేహ పాత్రంగా ఉంటూ ఉన్నాయి. అన్ని దేశాలతో స్నేహంగా ఉండి మన దేశాన్ని అభివృద్ధి చేసుకోవాలనే విధానాలు కొనసాగిస్తూ వచ్చారు. ముఖ్యంగా మనదేశంలో దరిద్రం పోవాలన్నట్లయితే, మన సమాజం అభివృద్ధిచెందాలంటే భారత దేశంలో కూడ ప్రజాస్వీకం అభివృద్ధి చెందాలి అంటే కూడ సోషలిజమ్ తప్ప వేరే మార్గం లేదని ఇటీవల వారు చేసినటువంటి ప్రకటనలనుబట్టి స్పష్టంగా మనకు బోధపడుతుంది. సోషలిజమ్ స్థాపించడంలో, సోషలిజమ్ స్థాపించడానికి మార్గాలేమిటి అనే వాటిలో అభిప్రాయ భేదాలున్నాయి, అది వాస్తవం. కాని సోషలిజమ్ కావాలి. మనదేశంయొక్క భవిష్యత్తు సోషలిజం వచ్చినప్పుడే సరిగా తీర్చిదిద్దబడుతుంది అనేటటువంటి విషయంలో ఎవరికీ ఏవిధమైనటువంటి అనుమానం కూడ లేదు. అందువల్ల దానికోసం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడ కృషి చేస్తామని చెబుతున్నాయి, అందువల్ల సోషలిజం స్థాపించడానికి ఈ నాడు ప్రజలమ ఎదుర్కొంటేటటువంటి సమస్యలు పరిష్కారం కావలెనంటే అవి సోషలిజం స్థాపించి నప్పుడే సాధ్యమౌతుంది అనేటటువంటి సత్యాన్ని ఈ రోజున జవహర్‌లాల్ నెహ్రూ [illegible] చెబుతుంజరిగింది. అయితే దానిని, సోషలిజాన్ని స్థాపించడానికి మార్గాలే [illegible] ఏ విధంగాస్థాపించాలి అనేటటువంటి దానిలో అభిప్రాయభేదాలున్నప్పటికైనా సోషలిజం యొక్క అవసరాన్ని మాత్రం గుర్తించడం జరిగింది. ఈరోజున ప్రధానంగా మనదేశం వెనుకబడ్డ దేశం నుంచి పారిశ్రామిక దేశంగా అభివృద్ధి చెందాలనేటటువంటి దీక్షతో ఎంతో కృషి చేస్తూ వచ్చారు, ముఖ్యంగాపబ్లిక్ సెక్టార్ అభివృద్ధిచెందిన ప్పుడే ఈ రోజున మన దేశం యొక్క ఆర్థిక పునాదులు గట్టిపడతాయి. పబ్లిక్ సెక్టారును అభివృద్ధి చేయాలి అనేటటువంటి దీక్షతో పనిచేశారు. ఈ పబ్లిక్ సెక్టారు

ను అభివృద్ధి చేయాలంటే ఏయే దేశాలనుంచి ఎక్కువ సహాయం రావడానికి వీలున్నదో ముఖ్యంగా సోషలిస్టు దేశాలదగ్గర నుంచి సహాయం తీసుకొను బ్రహ్మాండమైనటువంటి ఉక్కు ఫ్యాక్టరీలు నిర్మించడంలో సోవియట్ చేసినటువంటి సహాయాన్ని తీసుకొని ఈ రోజున భారతదేశంయొక్క ఆర్థిక పునాదులను పటిష్టంచేయడం జరిగింది. అదే విధంగా భారీ పరిశ్రమలను అభివృద్ధి చేయాలన్నా, కీలక పరిశ్రమలను అభివృద్ధిచేయాలన్నా కూడ పబ్లిక్ సెక్టారులోనే ఉండాలనేటటువంటి విధానాలను తీర్చిదిద్దడంలోను నెహ్రూగారు ఎంతో కృషిచేశారు. ఆందువల్ల ఈనాటికి కూడ మన ప్రభుత్వ విధానాలు కేంద్రంలోగాని, రాష్ట్రంలో గాని నెహ్రూగారు ఏ పద్ధతులనైతే సూచించారో ఆ పద్ధతులలో నడుపవలసినటువంటి అవసరం ఉన్నది. ఎందుకంటే ఈ రోజున సోషలిజంను స్థాపించడానికి మార్గాలేమిటి అనేటటువంటి విషయాలు కూడ ఆలోచించి ఈ రోజున ప్రజానీకం అనుభవిస్తున్నటువంటి దరిద్రంనుంచి వారిని ముందుకు తీసుకొని పోవడానికి కూడ ఎంతో కృషి చేయవలసినటువంటి అవసరం ఉన్నదని మనకందరకు కూడ తెలుసు. వాటన్నిటికోసమని నెహ్రూగారు ఇచ్చిన సూచనలు, నెహ్రూగారి విధానాలు తప్పకుండా తోడ్పడతాయి. వాటిని ఇంకా ముందుకు తీసుకొనిపోయి మన దేశంలో సోషలిస్టు సమాజం స్థాపించడానికి అందరుకూడ కృషిచేస్తారని ఆశిస్తూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

Sri C. D. Naidu (Chittoor) : Mr. Speaker, Sir, I wholeheartedly support the Condolence Resolution moved by the Leader of our House. A beloved leader he was and a great man he was, not only the people of our country but the people of the whole world were shocked to hear and so unhappy to know about the demise of our beloved leader Jawaharlal Nehru on May 27th last. All of us bent our heads down with feelings of sorrow and feelings of frustration moved and crawled to a place of peace for prayer. On that day, every man, every woman and every child in this country shed tears in mourning for their beloved leader Pandit Jawaharlal Nehru. It is most unhappy that such a beloved leader as he was is snatched away by the relentless hands of death so early as that and the country is orphaned and the whole world has become poorer by his loss. His life history has been an open book in which we find all sacrifices and service

for the country and the mankind at large. He planned for the all-round prosperity and progress of our country and he was the symbol of peace and goodwill and Panch Sheel was his greatest message to the world. During his leadership, he was India and India was Pandit Nehru. He served ceaselessly with devotion, dedication and determination for the establishment of a new India and we are now enjoying the fruits of his leadership. Not only we of the present generation, but all the generations to come would be grateful to him. His love for the country and the peoples' love for him, each was greater than the other. During his life-time, people abudantly loved him; when he departed, people mourned for him and honoured him; and after his death, he would be remembered and followed. I consider, Sir, I am too small a person to pay a tribute to such a great man. Mahatma Gandhi wrote on the page of post-card and posted it to London on the eve of the birth-day celebrations of Jawaharlal Nehru in London, that Jawaharlal was a jewel among men. As you all know, Jawaharlal Nehru was the prince of his family, Pandit of Kashmir, prisoner of British imperialism and our beloved Prime Minister for 17 years long. His services to our country for the past half-a-century has already been written in golden letters in the history of India which would repeatedly remind the people of this country and guide them in the right path. Panditji has found an eternal place for himself in heaven and now he has no party nor politics in him. Therefore, I appeal that an All-Party-Committee may be established for erecting a striking, spectacular, very befitting memorial, not only in our capital, but in every district also.

May his soul rest in peace!

శ్రీ వి. వి. కృష్ణంరాజు (తుని):— అధ్యక్ష, ఈరోజున రివెన్యూమంత్రి గారు ప్రతిపాదించినటువంటి జవహార్లాల్ నెహ్రూ గారియొక్క ఆత్మశాంతికి జోహార్లు అర్పించేటటువంటి సంధర్భములో నేనుకూడ తమద్వారా ఈ సభలో కొన్ని విషయాలు మనవి చేస్తున్నాను. జవహార్లాల్ నెహ్రూ గారిని గురించి ఎంత మంది ఎన్నివిధాలుగా ఏమాదిరిగా వర్ణించి నప్పటికినీ తనివితీరదు. వారి ఆత్మ మన అంతస్తుకు మించి నటువంటిది. అట్టిపరిస్థితులలో నేను చెప్పవలసినది, ఏమిటంటే, వారు కర్మయోగులు. కర్మయోగులే కాకుండ, శాంతి దూత అని, అంతే కాకుండా ఆశేష ప్రజావళికి ఆశా జ్యోతి, వెలుగు బాటలు చూపించిన పురుషోత్తముడు అని చెప్పి పదే పదే వారి యొక్క ఆత్మశాంతి గురించి సభలు చేయడం జరుగుతూ వస్తున్నది. వారు పురుషోత్తముడే కాకుండా, అవతారమని కూడ చెప్పుకోడానికి నిదర్శనాలు ఉన్నాయి. వారు ఏ ముహూర్తాన అయితే పరమపదించారో, ఆ వెనువెంటనే, భారతమాతే కాకుండా, డిల్లీలో భూమి కంపించిన విషయము అందరికి తెలిసినదే, అంతే కాకుండా వారు అవతార పురుషుడు అనటానికి సూచనగా స్వర్గంనుంచి దేవతలు పుష్పవర్షము కూడ కురుపించారు. అని మనము పత్రికల ద్వార లేదా పెద్దలద్వార వింటూ వస్తున్నాము. ఆటువంటి పరిస్థితులలో, వారు కర్మయోగులు అన్నప్పుడు, వారికి ఇదివరకు, పూర్వజన్మలో వుండే టటువంటి సందర్భం కూడా చెప్పడం నా విద్యుక్తధర్మం అని మనవి చేస్తున్నాను. దయాల్‌బాగ్ హిందూప్రచారక సభవారు ప్రచురించినటువంటి ఒక యధార్థమైన విషయం తమ ద్వారా మనవిచేస్తున్నాను.

ఒకసారి, శ్రీ మోతీలాల్ నెహ్రూ, మదన మోహన మాలవ్యా, దీన దయాళ్ శాస్త్రి గారలతో కలసి ఋషీకేశ్ క్షేత్రమునకేగి అచట పర్వతములపైనను, గుహాలలోను తపోదీక్షలో మునిగియున్న యోగులను, మునులను సందర్శించడం జరిగింది. వారు ముగ్గురు వెళ్ళి, ఆ తరుణంలో ఒక మహా వృక్షముపై దీర్ఘజటావల్కాల ధారియై తపమాచరించుచున్న ఒక యోగిపుంగవుని తిలకించిరి. ఆ వృక్షమువకు దిగువ కొమ్మ నొక మృణ్మయ పాత్ర వ్రేలాడుచుండెను. ఆ కర్మయోగి వృక్షమ్ముపై వెక్కియే తపమాచరించుచుండెను. అట్టిపరిస్థితులలో వారు ఈ విశేషాన్ని చూచుకొని, తప్పని పరిగా వారిని సందర్శించే ఉద్దేశంతో, అక్కడ ఉండేటటువంటి కొంతమంది యోగులను, శిష్యులను ఆడుగగా వారు ఏమి చెప్పారంటే, ఆయన చెట్టుమీద తపస్సు చేస్తు ఉంటారు. లేదా, వేకువ జామున వారు కాలోచితాలు తీర్చడం ఆచారము, అట్టిపరిస్థితిలో ఎవరైనా ఆమృణ్మయ పాత్రలో ఆలశ్యంగా వేసేటటువంటి ఆహారాన్ని వుచ్చుకోవడం తప్ప అదిలేకపోయినట్లయితే ఆలాగేతిరిగి చెట్టుమీదికివెళ్ళి తపస్సుచేస్తు ఉండడం ఆచారము అని చెప్పడం జరిగింది. అయితే, ఆలాంటి మహాత్ముని సందర్శనం చేసుకోవడమేమి

పునరపి వారు బసకు వెళ్ళి, మరునాడు వేకువ జామునే ఆ చెట్టువద్ద వేచి ఉండడం జరిగింది. వారువేచి ఉండిన ఆ సందర్భంలో అంతకు పూర్వమే ఆ ముని పుంగవులు నిత్యము జరిగే కాలోచితాలు తీర్చుకొని తిరిగి వస్తున్న సందర్భంలో, ఈముగ్గురు వెళ్ళి హఠాత్తున వారిని సందర్శించగా, ఆముని పుంగవులు వారినిచూచి మీకు ఏమి కావలెనని ప్రశ్నించడం జరిగింది. అప్పుడు, మదనమోహన మాలవ్యాగారు దీన దయాళ్ శాస్త్రీగారు "స్వామీ, మోతీలాల్ నెహ్రూగారికి పుత్ర సంతానములేదు, వారికి సంతానం ప్రసాదించాలని అన్నారు. అప్పుడు వారు సంతాన యోగం వారికి లేదని చెప్పమన్నాను అని చెప్పారట. అప్పుడు దీనదయాళున్నూ, మదనమోహన మాలవ్యా గారున్నూ "మీరు కర్మయోగులు, తపోధనులు మీకు అసాధ్యమైనది ఏమున్నది. వారికి సంతాన ప్రాప్తి కల్పించాలని పదేపదే ప్రార్థిస్తూంటే, అప్పుడు కర్మయోగుల సిద్ధాంతాన్ని, వారు అనుసరించే సిద్ధాంతాలను ఆ దీనదయాళ్ శాస్త్రీగారు చెప్పుతూ వచ్చారట అప్పుడు ఆ యోగి వారియొక్క కోరికను మన్నించి అప్పుడు వారి కమండలములో నుంచి జలాన్ని తీసి భూమిమీద చిలకరించి, ఒక బిందువును మోతీలాల్ నెహ్రూగారి శిరస్సుపైన చల్లారట. చల్లిన వెంటనే, యోగిగారు ఏమి చెప్పారంటే, "నిజమే నేను ఏదో కొన్ని జన్మాంతరాలుగా తపస్సుచేసుకొన్నాను. ఆలాంటి తపోధనాన్ని మీరు ఈ విధంగా నన్ను నిర్బంధించి అనేక రకాలుగా చెప్పి నాద్వారా ఈలాంటి అవకాశం కల్పించడంలో నా తపస్సు యావత్తు ఈక్షణములో విరమించుకొని, నా జీవితానికి మరొక ఘట్టము రావలసి యున్నది అని ఆయన మౌనందాల్చుకొని చెట్టుపైకి వెళ్ళి మళ్ళి తపస్సు ఆచరిస్తూ ఉన్నారట. తరువాత వారు వచ్చివేసి మరునాడు ఉదయాన్నే ఆ ఋషి పుంగవుని దర్శనానికి వెళ్ళేసరికి, అక్కడ చెట్టుమీద ఎవరూలేరు. అప్పుడూ చుట్టూ తిలకించి పరిసర ప్రాంతము చూసేసరికి, అక్కడ వారు స్వర్గస్థులైవారి మృతకళేబరము చూడడంతోనే దిగ్భ్రాంతులైపోయి, తిరిగి బసకు వచ్చి కొంతమంది మునిపుంగవులతో ప్రస్తావించడం జరిగింది. అది జరిగిన పదిమాసములకు అనగా 14–11–1889 రోజున మన జవహర్లాల్ నెహ్రూ, మన ప్రియతమ నాయకుడు, మోతీలాల్ నెహ్రూ సతీమణి గారి గర్భమున ఉద్భవించడం జరిగింది. ఇది హిందూప్రచారసభవారు వ్రాసిన అటువంటి వారి పూర్వ వృత్తాంతము.

ఆలాంటి మహాత్ముడు, కర్మయోగి, ఈవిధంగా మనదేశంలో జన్మించారు, మన దేశంలోని మానవాళికి ఉత్తమ ఆదర్శాలను చూపెట్టడానికి పుట్టినటువంటి ఉత్తమ పురుషుడు అని చెప్పుకోవడంలో అతిశయోక్తిలేదు. మనకు దశావతారాలు ఉన్నయని తెలుసు. ఏ అవతారపురుషుని కాలములోనైన దుష్ట శిక్షణ శిష్ట రక్షణ జరిగిందేమో గాని, ఈ అవతార పురుషుని ద్వారా మాత్రం ఎలాంటి హత్యకాండగాని, శిక్షణ గాని

జరుగకుండా పూర్తిగా శాంతి విధానాన్నే నెలకొల్పి దేశ కల్యాణాన్ని, దేశాభ్యుదయాన్ని శాంతిని చేకూర్చడం జరిగింది. జవహర్ అనే వారి పేరుకూడ సార్థక నామమే — జవహర్ అంటె మేలిమి బంగారముతో నవరత్నాలతో కూడిన ఆ భరణాన్ని జవహర్ అని వాడకం ఆచరణగా వస్తూ ఉన్నది. ఆలాంటి జవహర్ మన భారతమాతకు సహజమైన జవహరుగా ఉండి దేశానికి, భారత మాతకు కీర్తి ప్రతిష్ఠలు సంపాదించుకొంటూ, యావత్తు ప్రజానీకానికి. ఆయన వెలుగు బాటు చూపినటువంటి మహాత్ముడు ఆయన. ఆయన భారత దేశమునకు కీర్తి ప్రతిష్టలు కాపాడేటటువంటి భారత మాత యొక్క ముద్దు బిడ్డలకు యావత్ప్రపంచము కూడా వారి ఆత్మకు అశ్రుధారలు అర్పిస్తున్నదనే విషయం అందరికి తెలిసినదే అదే నిర్ధారణగా ఈ రోజున డిల్లీలో స్వర్ణలోకంనుంచి పుష్పవర్షం కురిపించిన మహానాయకుడు. ఆలాంటి మహానాయకుడు మన ముందు ఈనాడు భౌతికంగా లేడు, కాని వారి ఆత్మ అందరి ఆత్మలలోను, అన్ని నదులలోని జలాలలోను, ప్రతి బిందువులోను, అంతే కాకుండా మన భారత క్షోణి యొక్క సమస్తమైనటువంటి భూ ప్రాంతములోను ఉన్నారని, ఆలాంటి వారి యొక్క ఆశయాలు తప్పకుండా మనకు చేకూరుతాయని, తప్పనిసరిగా వారికి ఆత్మ శాంతి చేకూరుతుందని వారి ద్వారా మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. శేషావతారం (నర్సపూర్) :— అధ్యక్ష, ప్రపంచాన్నంతటిని శోక సముద్రంలో ముంచి మన ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మనమ విడిచి వెళ్ళి పోయారు. ఇక భారతదేశంలో ఉన్నటువంటి తమ మత రక్షణమును ఎవరు చూస్తారు—అనే బాధతో క్రైస్తవులు, తమయొక్క మతస్థులను ఇంకెవరు కాపాడగలరు ?— అనే బాధలో మహమ్మదీయులు, ఈ విధంగా దేశంలో సర్వ మతాల వారు తమనురక్షించే దక్షత కలిగిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను కోల్పోయినందుకు బాధపడినారు. అదేవిధంగా స్త్రీలుకూడ ; ఏదేశంలోను అంతత్వరితంగా సంక్రమించని హక్కులు భారతదేశంలో స్త్రీలకు త్వరితకాలములో లభించినవి. అయినందున స్త్రీలోకం అంతా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మృతికి పరితపించింది. ఇంకాదేశంలో ఉన్న అల్ప సంఖ్యాక వర్గాలు— ఏకులమైనా, ఏ మతమైనా, అన్ని వర్గాలవారు, వర్ణాలవారు, అన్ని పార్టీలవారు ఈ మహాపురుషుని అస్తమయానికి శోకించారు.

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జీవిత విశేషాల గురించి అనేకులు అనేక కోణాల నుంచి చెప్పినంత [illegible] వస్తుంది, అంతేగాక నెహ్రూగారి పాండిత్య

అనుభవాలను ఆయనతో పెట్టుకొన్న ఆశలను ఎన్నో కథలుగా చెప్పుకొంటున్నారు. భారతదేశానికి నెహ్రూ ఇచ్చినటువంటి మార్గం ఏమిటి ? — అనేది అర్థంచేసుకుంటే ప్రపంచ చరిత్రలో ఎంతో మంది రాజ్యం చేశారు, మహా చక్రవర్తులను చూశాము ; ప్రజల అచంచలాభిమానాలను సంపాదించిన వారిని చూశాము ; కాని పండిట్ నెహ్రూలో ఉన్నంత మేధాశక్తి వారిలో కనపడదు, వీరికున్నంత ప్రజాదరణ, వీరికున్నంత ప్రజాప్రేమ ఏ చక్రవర్తికీ చరిత్రలో చూసియుండలేదు, ఆయన ఉత్తమ మేధావియే గాకుండ ప్రపంచంలో ఏయొక్క మహానాయకుడు సంపాదించని ప్రపంచ ప్రజల ప్రేమను ఆయన చూరగొన్నాడు. భారతదేశ తత్వాన్ని ఆయన సంపూర్ణంగా అర్థం చేసుకొని "నెహ్రూయే భారత దేశం", "భారతదేశమే నెహ్రూ" అనేటటువంటి సిద్ధాంతాన్ని ఆయన ఆవిధంగా మల్చుకొన్నారు. దేశంలో ఉన్న సర్వమతాలకు ఆయన సమన్వయం ; ఆయన కేంద్రం. అన్నిమతాల రక్షణ ఆయనలో ఉన్నది. విభిన్న మతాలు ఉన్నప్పటికీ వాటిలో ఏకత్వం సంపాదించారు. మతంలో విశ్వాసం లేకపోయినప్పటికి మతరక్షణ కలిగించారు. దేశంలో కూలీలు మొదలు కోటీశ్వరుల వరకు, విభిన్న వర్గాలకు చెందిన వారందరు ఆయనను ప్రేమించారు. ఆయన వర్గాలకు, వర్ణాలకు, జాతులకు, అతీతంగా ప్రవర్తించారు. ఆయన అన్నిపక్షాల ముఖ్య ఆశయాలు, ఆదర్శాలు, జీర్ణం చేసుకొన్నారు. భారత దేశంలోనివే గాక ప్రపంచంలో ఉన్న సర్వరాజకీయ సిద్ధాంతాల సారాన్ని జీర్ణంచేసుకొని ప్రపంచానికి ఇవాళ ఒక "నెహ్రూ ఇజమ్" అనేటటువంటి "ఇజమ్" ను సృష్టించి వారు ఇవ్వగలిగారు. ఈ నాడు ప్రపంచంలో రెండు కూటాలుగా వ్యవహరిస్తున్న అమెరికా, రష్యాల మధ్యన నిలబడగలిగి సామరస్యము, సమన్వయం నేర్చుకోగలిగారు, ఈ విధంగా భిన్నత్వంలో ఏకత్వం సాధించగలిగిన మహాపురుషుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ. ఈ విధంగా ప్రపంచంలో ఉన్న సర్వ సంక్షోభాలకు ఆయన సమన్వయం సాధించి ప్రపంచ శాంతికి పాటుపడిన మహానాయకుడు. అతివాదులకు, మత వాదులకు కూడ ఆశగా నిలబడ్డారు. అదేవిధంగా కమ్యూనిస్టులకు జవహర్‌లాల్ సోషలిస్టుగా కనబడినారు. దేశంలో ఉన్నవామ పక్షీయులకు, కుడిపక్షీయులకు, అందరకూ రక్షకుడుగా కనబడ్డారు. అంతేకాదు వారు ఎక్కిన ఉన్నత శిఖరాలలో ఏ పార్టీమన లేదు. అన్ని ఆయనలో జీర్ణం అవవలసి వచ్చింది. నేడు భారతదేశానికి నెహ్రూ ఇచ్చిన మార్గం— భిన్నత్వంలో ఏకత్వం సాధించేమార్గం. ఇది జవహర్‌లాల్ మనకు విడిచిపెట్టి వెళ్ళిన మహాదంశ. దీనిని మనం కాపాడుకొని, పోషించుకొని, మనదేశాన్ని రక్షించుకోనవలసిన అవసరం ఉన్నది. ఇవాళ సోషలిజమును, ప్రజాస్వామ్యమును భిన్నత్వంగా చూపేవారికి ఆ రెంటిని సమన్వయించి జీర్ణంచేసుకొని ఇది మాసిద్ధాంతం అని

చెప్పగలిగిన వారు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ. భిన్నత్వంగా ఆలోచించే వారికి, జవహర్‌లాల్ అప్పుడప్పుడు ఇచ్చేస్టేటుమెంట్సు పరస్పర విరుద్ధముగా కనపడినా, భిన్నత్వంలో ఏకత్వం సాధించిన ఆయనకు అవి సవ్యంగానే ఉంటూ ఉండేది. అటువంటి నెహ్రూ ఇజమ్ ఈనాడు మన భారతదేశంలో, పునాదులతో గట్టిపడి ఉన్నది. జవహర్‌లాల్ వెళ్ళిపోయిన తరువాత ఏఅరాచక శక్తుల పాలుపడకుండా దేశాన్ని కాపాడ కలిగింది ఆ నెహ్రూ ఇజమ్ బలమే. ప్రక్క-దేశాలలోని మిలిటరీ పరిపాలన వలె కాకుండ, మనదేశంలో ప్రజాస్వామ్యం సుస్థిరం కావడానికి నెహ్రూ ఇజమ్‌బలమే నని మనవిచేస్తున్నాను. నెహ్రూ వెళ్ళిన తరువాత భారతదేశం సంగతి ఏమిటి? అని బోధపడి శంకోచించేవారందరూ కూడ నెహ్రూ ఇజమును పోషించుకొని కాపాడు కొనడం తప్ప మరొక మార్గంలేదు. కనుక నెహ్రూ చిరంజీవిగా ఎల్లకాలము జీవించాలంటె భారతదేశతత్వం ఉన్నంత వరకు నెహ్రూ ఇజమ్ ఉంటుంది. నెహ్రూ ఇజమ్ ఉన్నంతవరకు భారతదేశం తప్పని సరిగా ప్రపంచదేశాలన్నింటికి ఆదర్శ ప్రాయంగా అభివృద్ధి చెందగలుగుతుందనే విశ్వాసంతో శ్రీ నెహ్రూకు జోహార్లుఅర్పిస్తూ ఈతీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ పి. వెంకటకృష్ణారెడ్డి (నందికొట్కూర్) :— అధ్యక్ష, నెహ్రూ గారు మరణించిన విషయం, ప్రపంచం అంతా దుఃఖావస్థలో ఉన్న విషయం అందరికి తెలిసినదే. మనకు నెహ్రూగారు మార్గదర్శకులు, ఆదర్శ ప్రాయులు, అవతార పురుషులు అని శాసన సభ్యులందరూ చెప్పినది నేను మళ్ళీ చెప్పకలుగుతాను, నెహ్రూ గారి ఆశయాలను పాటించి వారి ఆత్మకు శాంతిని కలుగ జెయ్యాలంటే రెండే విధానాలు. వారు అనుసరించిన విధానాలలో ముఖ్యమైనది ఐక్యత, ఐక్యత చేకూర్చి నట్లయితే పార్టీవిభేదాలు లేకుండ, దేశరక్షణకున్ను దేశం యొక్క అభివృద్ధికిన్ని ఈరెండు విషయాలలో వారి ఆశయాలను మనం నెరవేర్చాలంటే ముఖ్యమైనది ఐక్యత. దానికి ప్రతివారు కృషిచేసి, ఆకృషి ఫలితంగా దేశాభ్యుదయం చేయవలెనని నాయొక్క భావం. నెహ్రూగారి ఆత్మకు శాంతి కలుగాలని నేను భగవంతుని ప్రార్థిస్తూ వారియొక్క కుటుంబానికి నా సానుభూతి తెలుపుతూ, జోహార్లు అర్పిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కె. లక్ష్మీ నరసింహారెడ్డి (వరదన్నపేట):— అధ్యక్షా, శ్రీ జవహర్లాల్ నెహ్రూగారి నిర్యాణంవల్ల మన భారతదేశానికేకాక, యావత్ ప్రపంచానికి చాల నష్టం వాటిల్లినది. ప్రపంచాన్ని యుద్ధ భీతినుండి తప్పించి, ప్రశాంత వాతావరణములో ప్రతి మానవుడు మనగలందులకు శాయశక్తులా వారు శాంతిమార్గంగా కృషిచేసినారు. మన భారతదేశము సర్వతోముఖాభివృద్ధి చెందడందులకు వారు శాయశక్తులా పాటు

రామ కృషిసల్పినారు. కాని అది వారి జీవితంలో పూర్తి అగుట, వారు చూడలేక పోయినందుకు ఎంతో చింతిస్తున్నాను. భారత దేశంలో ఏ మానవుడు కూడ విద్య, తిన టానికి తిండి, ఉండడానికి యిల్లు, కట్టు కోటానికి బట్ట లేకుండా ఉండకూడదు అనేది వారి ఆశయమై ఉండెను. ఆ ఆశయము నెరవేరిన నాడే వారి ఆత్మకు శాంతి కలుగ గలదు. దానికొరకు మనమందరము సర్వవిధముల కృషిచేసి వారి ఆత్మకు శాంతి కలిగించగలందులకు భారతదేశం అభివృద్ధి చెందే ప్రయత్నము చేయవలెనని మనవి చేస్తున్నాను. వారి కుటుంబానికి నా సానుభూతి తెలుపుతూ వారి ఆత్మశాంతికి భగ వంతుని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) :— అధ్యక్ష, జవహర్లాల్ నెహ్రూ అంటే భారతజాతి యొక్క చిహ్నము; అతని వాణి అంటే భారత ప్రజావాణి అన్నమాట. అతని శపథమంటే భారతజాతి శపథము. అట్టి నాయకుని పోగొట్టుకొన్నందుకు యావత్ భారతజాతి దుఃఖ సముద్రములో మునిగిపోయినది. ప్రజలకు ధైర్యోత్సా హము కలిగించుటకు నెహ్రూ ఆశయ సిద్ధాంతాలను నెరవేర్చుటకు కాంగ్రెస్ అధినేతలు, తదితర రాజకీయపార్టీ అధినేతలు, భారత ప్రజలు నేడు ప్రతిజ్ఞ తీసుకొనవలసిన అవ సరమెంతైనా వుందని మనవి చేయుచున్నాను.

డెమాక్రటిక్ సోషలిజమ్ భారతదేశములో సక్రమంగా అమలు పరిచిననాడే శ్రీ నెహ్రూగారి ఆత్మశాంతిగా ఉంటుందని, అందు నిమిత్తము ప్రజలు ప్రజానాయకులు అందరు ఏకోన్ముఖంగా పనిచేసి సత్వరంగా ఆ డెమాక్రటిక్ సోషలిజమ్ సంపాదించ టానికి ప్రయత్నం చేస్తూ, వారి ఆత్మకు వెంటనే శాంతి పొందటానికి సర్వులు ప్రయ త్నిస్తారని ఆశిస్తున్నాను. శ్రీ నెహ్రూగారి ముఖ్య సిద్ధాంతమైనట్టి అహింసా సిద్ధాంత ము, తటస్థవిధానము, పంచశీల — వీటిని ఏమరకుండా, తు. చ. తప్పకుండా అమలు జరపటానికి అందరు పర్యత్నించాలని కోరుతూ యీ సానుభూతి తీర్మానమును హృదయపూర్వకంగా బలపరుస్తూ, వారియొక్క కుటుంబానికి యీ సానుభూతి తీర్మా నం అందచేయవలెనని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎం. ఆర్. ఆప్పారావు:— అధ్యక్ష, మహాపురుష నిర్యాణవార్త కాలనేమి కదలికనాపె

భారతమాత హృదయస్పందన నిమేషంమ్మాగె
మానవాళి వాగ్రవళి మూగవడియె
ఆలోచన పరంపర ఆటే ఆగిపోయె
ప్రపంచ వినాశశక్తుల నెదిరించెడిది ఎవరు?
మానవ రాక్షసుల నుండి రక్షించు శ్రీ రామరక్ష ఎవరు?

పీడిత ప్రజానీక సంరక్షకర్త ఎవరు?
సామ్రాజ్యకాంక్ష పెనుభూతంబు కాంజనేయుండు ఎవడు?
జాత్యహంకార స్వేచ్ఛా విహార నిర్మూలకర్త ఎవరు?
జహ్వారు అమరపురికేగ, ఇంద్రుండె లేచి ఆహ్వానించె
ఝాన్సీలక్ష్మి నివాళులర్పించె
మహాత్ముడు గాఢాలింగనము జేసె—
సుభాసుబాబు శభాషని పీఠతట్టె
ప్రసాద్ చేయిపట్టి నడిచె
పటేల్, పంతు, ప్రకాశము లెదురేగిరి దరహాస వదనంబులతో
జయజయ ధ్వానంబులు చెలరేగె స్వర్గంబంత
సత్యాహింసలను ఆమోఘ అస్త్రముల నిర్మించె మహాత్ముండు
సాధించె స్వరాజ్యమ్ము భారతావనికాతండు
హింసావాదమ్మును తుదముట్టింప జన్మించె మహాత్ముండు
ప్రపంచ చరిత్ర గతియేమార్చు సిద్ధాంతమవతరించె
జహ్వారుండు మహాత్ముని వారసుండు
సత్యాహింసలచే ప్రపంచరంగమ్మునే మార్చె
ఆఫ్రేషియా రాజ్యంబులనేకమ్ములకు స్వాతంత్ర్యంబు చేకూర్చె
సామ్రాజ్యతత్వంబునే మట్టిగలిపె
రోదశీయుగమ్ము అణుశక్తులవతరించె
మానవుని చేతికి భస్మాసురశక్తి లభించె
అరవిందుడాశించిన పూర్ణపురుషుండు ఉదయించలేదింక
గాంధి మహాత్ముడు జహ్వారులే ప్రపంచ రక్షకులైరి
అణుయుగ భస్మాసురుని అణచెడి నవమోహనాకారుండు
జహ్వారుండు

పంచశీలయే ఆమోఘ శాంతి అస్త్రము
యాటం హైడ్రోజన్ బాంబులను మ్రింగు దివ్యాస్త్రంబు
ఆస్పత్యుల, బీదల, ఆర్తనాదమ్ము తీర్చ
వత్సరాలుగా మూగబిడ్డ మానవాళికి వాక్కు నివ్వ
ప్రజా సామ్యమ్ముచే సర్వమానవుల సౌఖ్యముల చేయ
ప్రపంచమునకు ప్రేమతత్వమునెల్ల పెద్ద సామ్రాజ్యమ్ము చేయ

అవతరించె జహ్వారుండు — బీదాతిబీద భారతీయుల కన్నదాత జహ్వారుండు
అభినవ భగీరథుడు జహ్వారుండు—
కట్టించె భక్రానంగల్ ; హీరాకుడ్ సరస్సులు
భారతదేశమున కన్నదాత విశాలాంధ్రంబు
ప్రారంభించెనిందు నాగార్జునసాగరమ్ము ; శ్రీ శైలమ్ము ; పోచం పాడుడాములు
విద్యా దానమొసంగె విద్యావిహీనులకు
ఆస్పత్రులు, పరిశ్రమలు, రహదారులలాంటి సర్వసంపదలు
నిర్మింప తపంబూని రాత్రింబవళ్ళు కష్టించి ప్రాణార్పణచేసె
అట్టి మహానుభావుండు; చరిత్ర ప్రసిద్ధుండు; ప్రియభారత పుత్రుండు;
మానవాళి రక్షకుండు; మరెప్పు డవతరించునో లెండు;

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అధ్యక్ష, ఈ రోజున విమానం 60 మైళ్ళు వచ్చి కొంచెం మెకానికల్ ట్రబుల్‌వల్లమళ్ళీ తిరిగి పోవలసినటువంటి కారణం ఏర్పడినందు వల్ల సమయంలో నేను రాలేకపోయినందులకు అధ్యక్షులకు, సభవారికి నా విచారాన్ని తెలుపుతున్నాను.

గతనెల 27వ తారీఖున మధ్యాహ్నం సుమారు ఒకటిన్నరఘంటలకు భారత చుక్కాని పోయింది. నిజంగా, గత 40, 50 సంవత్సరాలుగా భారతదేశంలో సూర్యభగవానుని మాదిరి ప్రకాశించి దేశానికి వెలుగు, శక్తి — ఒక విధమైనటువంటి కళను — ఇచ్చినటువంటి మహానీయుడు మన మధ్య లేరు అని అనుకోవటం చాల కష్టంగా ఉంది. భారతదేశ చరిత్ర, గత 50 సంవత్సరాల చరిత్రనుండి పండిట్‌జీ యొక్క చరిత్రను వేరుచేయలేము. నిజంగా ఆ మహానీయుని గురించి ఎవరు ఎంత సేపు మాట్లాడినప్పటికీ బహుశః ఆయన బహుముఖ ప్రజ్ఞకు న్యాయం కలుగజేసినటువంటి వారము కామేమోవనే భావము కలుగుతున్నది. భారతదేశములో రాజకీయ పార్టీలకు నిమిత్తంలేకుండా — పక్షాలకు కావివారు ఆయనప్పటికీ మొత్తము భారతదేశములో ప్రతికుటుంబములోనీ ప్రతి ఒక్కరూ — పురుషులుకాని, స్త్రీలుకాని, పిల్లలుకాని — ప్రతివారికి ఏదో తమకు ఎంతో ఆప్యాయత ఉన్నటువంటి వస్తువు ఒకటి పోయింది ; తమ కన్నతల్లో, తండ్రో, భిడ్డో, తాము కోరినటువంటి వస్తువో పోయింది ; అనేటటువంటి భావము కలుగని భారతీయుడు లేడు అంటే ఏ మాత్రం అతిశయోక్తి లేదు.

27వ తారీఖు రాత్రి నేను ఢిల్లీ వెళ్ళి భౌతికదేహానికి నమస్కరించుకొనే అవకాశం దొరికింది. 28వ తారీఖున అక్కడ చేరిన సమూహం, లక్షలమంది ప్రజలు, స్త్రీలు, పురుషులు, బిడ్డలు కంటతడి పెట్టనివారు లేరంటే కూడ బహుశా చూడనివారు నమ్మ లేరేమో. నాకంటె ఎక్కువ అనుభవము షుమారు 12, 15 సంవత్సరములు ఎక్కువ సంబంధం ఉన్నటువంటి విశ్వనాధంగారు యిప్పుడే మాట్లాడినారు. వారి చరిత్రలో అనేక ఘట్టాలను గురించి కూడ చెప్పినారు ఏమైనప్పటికి యింత బహుముఖ ప్రజ్ఞ కలిగినటువంటి వాడు యింతే versatile genious యింక లేడు అని మనం నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. నేనుఒకచోట మనవిచేశాను-As a revolutionary,as a statesman, as a democrat, as a diplomat, as a writer all in one the world can have few parallels. ఆది అక్షరాల నిజం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారికి మహాత్మాగాంధిగారు యిచ్చిన బిరుదు కంటె, Jewel of India అని చెప్పే దాని కంటె యింకా మనం ఎక్కువ వారిని గురించి చెప్పలే మేమో అనే భావం కలుగుతుంది. ముఖ్యముగా ఆంధ్రదేశానికి సంబంధించినంత వరకు ఎంత humane గా, ఎంత democratic గా వ్యవహరించారో ఇప్పుడే పెద్దలుచెప్పినట్లు ఒక్క విషయంలోనే మనంతెలుసుకోవచ్చు. 30, 40 సంవత్సరాలనుంచి ఎందరో ఆంధ్ర నాయకులు మహత్తరమైన కృషి ఆంధ్ర రాష్ట్రానికి చేసినప్పటికి చివరకు ఒక మహానీయుడు ఒక ఆశయం కొరకు ఆత్మదానం చేసినాడు అన్నప్పుడు ఆయన హృదయం కరిగిపోయి మనకు ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రసాదించడం అంత కంటె గొప్ప విషయం లేదని మనవిచేస్తున్నాను. అదేమాదిరి ఎన్నోసార్లు హైదరాబాదు రాష్ట్రం విచ్ఛిన్నం కాదు disintegrated కాదు అని పలికినప్పటికి ప్రజల యొక్క కోరికను మన్నించి, చివరకు వారి మాటకు ఒగ్గి ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేయడం కూడ మీకు తెలిసినటువంటి విషయమే. ఇప్పుడే మనమిత్రుడు ఎమ్. ఆర్. అప్పారావు గారు చెప్పినట్లు మన ఆంధ్రదేశంలో ఏ పెద్ద విషయానికి ఆయన పునాది వేయకుండా ఉండెను. నాగార్జున సాగర్, శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకే కాదు, Decentralisation కార్యక్రమానికి కూడ ఆయన పునాది వేసినాడు. బహుశః ఆంధ్ర దేశంలో అన్ని జిల్లాలలో కూడ ఆయన పర్యటన చేసినారు. 1936వ సంవత్సరంలో నేను ఒక జిల్లా బోర్డు అధ్యక్షుడుగా ఉండే సమయంలో పూజ్యులు స్వర్గీయులు ప్రకాశం పంతులుగారు బుజులు పాండురంగారెడ్డి గారితో వారు ఒంగోలుకు వచ్చినప్పుడు వారిని జిల్లాబోర్డుకు ఆహ్వానించినప్పుడు వ్యాపార పత్రమును మొదటిసారిగా యిచ్చుకొనేటటువంటి అవకాశం వాకు కలిగింది. అప్పుడే చాలరోజులు ఆంధ్ర దేశంలో కూడ పర్యటన చేసినారు. మొత్తంపైన ప్రతి ఒక్కరికి భారతదేశంలో ఉండే వారికే కాదు, ఎక్కడ ఉన్నప్పటికీ న్యాయమైన ఆశయాలకు భావాలకు ఒక ప్రతి బింబము అంధుడికే అయనకు భారతదేశంలోనే కాకుండా

ప్రపంచంలో కూడ యింత Popularity ఉన్నదని అనుకోవలసివస్తున్నది. ఆయన చిత్రాన్ని చూస్తే ప్రతిమానవుడి యొక్క భావానికి, ఆశయానికి ఒక రూపం అగుపడుతున్నది అనే అభిప్రాయం కలిగి తీరుతుంది. అందుకనే ఒక్క భారతదేశమే కాకుండా ప్రపంచం మొత్తం ఈదేశం ఆదేశం అనే విచక్షణ లేకుండా ఆబాలగోపాలం విలపించింది. అటువంటి మహనీయుడు అంత ఆకర్షణ కలిగినటువంటి వ్యక్తిని మనం చూడ బోము. ఒక రోజంతా దగ్గరగా కూర్చుని 10 సార్లు చూచినప్పటికి యింకా నాలుగు సార్లు చూద్దామా అనిపిస్తుంది. అందరికీ తెలసినదే ఆయన ఎక్కడకు పోయినా, ఏ ప్రాంతానికి పోయినా రాజకీయ పక్షం ఏదైనా వాళ్ళ హృదయంలో ఉండే అభిప్రాయాలలో బేధం ఉన్నప్పటికి లక్షల మంది ప్రజలు ఆకర్షింపబడి మైళ్ళదూరం పరుగెత్తుకొని, ఎంతో యిబ్బందికి ఓర్చి వచ్చి కనులార చూచారు. ఇప్పుడు గాని యికముందు గాని భారతదేశమే కాదు ఆయన చెప్పినటువంటి కొన్ని విషయాలు ప్రపంచం కూడ మరువజాలదు. ఏమైన మానవ మాత్రుడు కాబట్టి చని పోవడం సహజం. మనకు శక్తి ఉన్నంతవరకు, మనకు సాధ్యమైనంతవరకు ఆయన చూపిన దారిలో కొంతవరకైనా మనం నడవగలిగితే అప్పుడే మనం ఆయనకు నిజమైనటువంటి homage యిచ్చిన వారము అవుతాము. హిందూదేశానికి సంబంధించినంతవరకు National integration, national unity, secularism, planned progress అని మనకు చెప్పి ఎంతో శ్రమచేసి దేశాన్ని ఐక్యంగా పెట్టి క్రమబద్ధమైన అభివృద్ధిని సాధించి నవ భారత నిర్మాత అనే పేరును తెచ్చుకున్నారు. అదే వరవడిన మనం నడిచి మన దేశానికి యిప్పుడున్న పరిస్థితులలో నిబ్బరాన్ని చూపించుకొని నిర్మాణాత్మకంగా ఆలోచించుకొని, ఒకరొకరి భావాలను అర్థంచేసుకొని సాధ్యమైనంత వరకు కలిసి పని చేయగలిగితే, అదే ఆ మహనీయుడు 50 సంవత్సరములు కృషి చేసి విశ్రాంతి ఎరుగకుండా చేసిన కృషికి ఫలితమని మనవి చేస్తున్నాను. ఇంకొకమాట కూడ చెప్పవలసి వస్తున్నది; ఇంకాకొన్నాళ్ళు బ్రతకాలి అనే భావం ఆయనకు ఉన్నట్లయితే బహుశః సాధ్యమయ్యే దేమో కాని కొంచెము శక్తి కలిగినా ఆ శక్తిని ప్రజల ఉపయోగము నిమిత్తము ప్రజలయొక్క కార్యక్రమాలలో పాల్గొనాలనే ఆవేదన ఆయనలో ఉండబట్టే అనుకోనంత త్వరగా మరణము వచ్చినదేమోనని అనుకోవలసివస్తున్నది. ప్రపంచ విషయాలలో మనకు చెప్పినారు మొట్టమొదట నుంచి చెపుతూ ఉన్నారు. ప్రపంచములో ఏదేశం ఎక్కడ ఉన్నప్పటికీ ఆఫ్రికా ఖండము కావచ్చు ఇంకో ఖండము కావచ్చు Freedom is the birth right of every human being అని చెప్పటమే కాదు దానిని సమర్థించినారు. కొన్ని పెద్దదేశాలకు కోపము వచ్చినప్పటికీ ఆ కోపాలవల్ల హిందూదేశానికి తాత్కాలిక నష్టము కలిగినప్పటికీకూడ

దానిని సమర్థించి ఏ కోణములో అయినా సరే ఏ మూలనైనా సరే ఈ స్వాతంత్ర్య శక్తులకు దోహదము చేసినారు. ఇది ప్రపంచానికి బ్రహ్మాండమైనటువంటి సేవ అని చెప్పుకోవలసి వస్తున్నది. అదే మాదిరిగా శాంతి కావాలి అన్నారు. ఇప్పుడే విశ్వనాధం గారు మాట్లాడుతూ He will speak my language after my death అనేవారు మహాత్మాగాంధిగారు చెప్పినారు" అని అన్నారు. అదేమాదిరి " శాంతికావాలి " అన్నారు. ఇప్పుడే విశ్వనాధముగారు మాట్లాడుతూ చెప్పారు. మహాత్మాగాంధీ– "He will speak my language after my death" అనేవారు. మహాత్మాగాంధీగారి యొక్క భావాలు కార్యరూపములోకి తీసుకవచ్చినది, దేశంలో గాని, ప్రపంచములోగాని, పండిత్ నెహ్రూగారే అని చెప్పకతప్పదు. మానవకల్యాణానికి అదొక ఏమార్గము. వినాశనము. కావలిస్తే తప్ప యింకొకపద్ధతి అవలంబించటానికి లేదు అని బాహాటంగా దేశదేశాలుతిరిగి, ఎంత ఘర్షణ వచ్చినప్పటికి అందరికిసామ రస్యము కుదర్చటానికి ప్రయత్నముచేసిన మహానీయుడాయన. ఆలాగే Peaceful Co-existance of the Nation అని చెప్పారు. మన చిన్నబుద్ధులతో ఆలోచించి నప్పటికే అంతకంటే యింకొకమార్గము వున్నదా! ఎప్పటికీవుండజాలదు. They are all naked truths. they apply for all times మన నెంతో ఆప్యా యంగా ప్రేమించిన నాయకుడు, పవిత్ర త్యాగమూర్తి, అయిన మన ప్రియతమ ప్రధా నికి మనం జోహార్లు అర్పించాలను కున్నప్పుడు ఆ ఒరవడిలో, ఆ కార్యక్రమాలకు ఎంత దోహదంచేస్తే అంతగా ఆయన ఆత్మకు శాంతి కలుగుతుందని మనవి జేస్తున్నా ను చివరిగా ఒకమాట చెబుతాను.

The precious treasure of India has been stolen away and may He that stole it keep it unto himself.

Mr Speaker :— Hon. Members, Since our great and beloved leader and Prime Minister Pandit Jawaharlal Nehru had passed away on the 27th May 1964, men of all ranks, high and low, people of different faiths and, religions, a number of institutions all over the world, eminent statesmen, poets and philosophers, have been paying homage to this great man by paying glowing tributes and by offering prayers in places of worship and by singing hymns of praise and in appreciation of all his achievements during his life. I for my part, with my limited vocabulary,

now propose to refer to all his many—sided activities and achievements during his life.

To say in words what Pandit Jawaharlal Nehru meant and did for the people of his country and of the world, we have to invent a new language. There is scarcely any event of importance in this country during the last three decades which cannot be traced to the lead and inspiration of this great man. There is no field in which his influence was not felt. Through the ages nature has produced a number of great saints and seers, eminent statesmen, poets and philosophers, who, each in his own way, has contributed towards the salvation of humanity but none with two great qualities of social nature about him — in support of the rights of others and in sympathy for those who are suffering. With fertility of his intellect and his rare talent for achieving something great and permanent, with his unbounded love for humanity, his manifold activities, his doubtless courage and fervent zeal for peace and prosperity, the world has not produced another greater man; and scarcely one is left with a more splendid and stainless name in this world than Pandit Jawaharlal Nehru.

He was a very peculiar man. He never talked of God or religion but was more Godly and religious in his actions than many people who talked insistently of God and religion and did little for the good of humanity. It looks as though he came into this world with a mission —that of not only removing the economic and political in equalities of the enslaved peoples of the world but to make them all economically prosperous— and perhaps before his mission was fulfilled God has taken him away from our midst.

Statutes may be raised in places from which he addressed mammoth meetings; portraits may be hung in halls in which he has addressed large audiences and parents may give his name to the newly-born children with the fervent

hope that they may imbibe some of his noble qualities; future generations will remember with gratitude and in everlasting memory all that he did for the peace of humanity; but the only fitting memorial that we can raise for him is to take a vow to dedicate ourselves to contribute, each in his or her own way, more in actions than in words, for the fulfilment of ideals and aspirations of our great departed leader, who worked and struggled hard in all his life not only to make our country unassailably secure and economically prosperous but for promoting peace, goodwill and happiness among all the peoples of the world.

May his soul rest in Peace.

Now I would request all the hon. members to stand and observe silence for two minutes.

The question is:

"That this House places on record its deep feelings of profound grief at the passing away of our beloved Leader Pandit Jawaharlal Nehru, Prime Minister of India.

And this House expresses its firm resolve to strive for the ideals of world peace and progress and national unity, solidarity and prosperity to which he dedicated himself throughout his life."

The Resolution was passed *nem con* all members standing.

Mr. Speaker: The House is adjourned to 8-30 a. m. tomorrow.

(The House then adjourned till Half past Eight of the Clock on Saturday, the 27th June 1964)